

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
గురువారం 2 మే 2024 15 పేజీలు

# బీజేపి తెలంగాణకు చేసిన అభివృద్ధిని చెప్పుకొని ఓట్లు అడగాలి

సూర్య -కోరుట్ల



-గుజరాత్ ఆధిపత్యానికి తెలంగాణ పౌరుషానికి మధ్య జరుగుతున్న ఈ ఎన్నికలు
- రిజర్వేషన్లు రద్దు చేయొద్దని ప్రశ్నించినందుకే మోడీ నాపై కేసు పెట్టారు
- మోడీ తెలంగాణకు గాడిద గుడ్డు తెచ్చాడు
- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2 లో..



# ఎన్నికలకు అన్ని సిద్ధం చేయండి..



- ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టండి..
- హెూమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ పై ప్రత్యేక దృష్టి సారించండి..
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్



సూర్య కరీంనగర్ ప్రతినిధి

పార్లమెంటు ఎన్నికలకు మరికొద్ది రోజులే గడువు ఉందని, ఈ మేరకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఎన్నికల ఏర్పాట్లపై బుధవారం సాయంత్రం (మిగతా 2లో)




## ఎన్టీపీసీ బూడిద నుండి లంచాలు తీసుకున్న
# ఘనత పొన్నం ప్రభాకర్‌దే

- కాంగ్రెస్ ఎంపీ టిక్కెట్ ఇచ్చినందుకు వెలిచాల రాజేందర్ వద్ద రూ.కోట్లు వసూలు
- ఓ ట్రావెల్స్ అధినేత నుండి రూ.కోటిన్నర విలువైన కారును తీసుకున్నది నిజం కాదా?
- జర్నలిస్టులకు బీపీఎల్ కోటా ఇచ్చిన భూములపై కన్నేసి లేని వివాదాన్ని సృష్టించాడు
- మంత్రి పొన్నం ప్రభాకర్ పై సంచలన ఆరోపణలు చేసిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమాదేవి

సూర్య కరీంనగర్ ప్రతినిధి



ఎన్టీపీసీ బూడిద నుండి లంచాలు తీసుకున్న ఘనత పొన్నం ప్రభాకర్ దే అని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమాదేవి మంత్రి పొన్నం ప్రభాకర్ పై సంచలన ఆరోపణలు చేసినారు.కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధులు రాణి రుద్రమాదేవి, సోలంకి శ్రీనివాస్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమాదేవి మాట్లాడుతూ కాంగ్రెస్ ఘోర ఓటమి తథ్యమని తెలిసి(మిగతా 2లో)

# కోడలిని గొంతు కోసి చంపిన మామ

సూర్య జగిత్యాల

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి లోని కొత్తపల్లికి చెందిన ఆకుల మౌనిక (28) ను మామ ఆకుల రాజిరెడ్డి బుధవారం తెల్లవారుజామున కత్తితో గొంతు కోసి చంపాడు. మృతురాలి భర్త తిరుపతి సింగాపూర్‌లో ఉండగా కోడలు అక్రమ సంబంధాలు కొనసాగిస్తుందనే (మిగతా 2లో)



# బిజెపి తెలంగాణకు చేసిన అభివృద్ధి చెప్పుకొని ఓట్లు అడగాలి



**సూర్య -కోరుట్ల**

కేంద్ర ప్రభుత్వం 10 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రా నికి చేసిన అభివృద్ధి చెప్పుకొని పార్లమెంట్ ఎన్నికలలో ఓట్లు అడగాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాని మోదీ పై ధ్వజ మెత్తారు. బుధవారం నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి నీ భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయనకు మద్దతుగా కోరుట్లలో నిర్వహించిన కాంగ్రెస్ జన జాతర బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. రాజ్యాంగాన్ని, రిజర్వేషన్ మార్చవద్దని అడిగినందుకే మోదీ అమిత్ షా నాపై ఢిల్లీ పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టారని తనను ఢిల్లీ పోలీస్ స్టేషన్లో హాజరు కావాలని ఆదేశించడంపై సీఎం రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన తెలంగాణ నా ఊరు నా ప్రాంతం నా రాష్ట్రానికి వచ్చి రాష్ట్రం నడిగడ్డపై నిలుచుని ఒక ముఖ్యమంత్రి నీబెదిరిస్తావా ఒక సీఎంని బెదిరిస్తున్నావంటే తెలంగాణ సమాజం మీరు భయపడితే భయపడడానికి ఇక్కడ అమాయకులు ఎవరు లేరన్నారు. 20 సంవత్సరాల నుండి ఎన్నో చూశానని మీరు పెట్టే కేసులకు రేవంత్ రెడ్డి ఎప్పుడు భయపడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలను భయాందోళనకు గురిచేసి రాజ్యాధికారం చేయాలంటే నిజాం నవాబులకు ఏ గతి పట్టిందో అదే గతి మీకు పడుతుందని హెచ్చరించారు. ఈ ఎన్నికలు గుజరాత్ ఆధిపత్యానికి తెలంగాణ పౌరుషానికి మధ్య జరుగుతున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పదేళ్లలో రాష్ట్రానికి గాడిద గుడ్డు ఇచ్చిందని ఎద్దేవా చేశారు. రాజ్యాంగాన్ని మార్చేందుకే మోడీ 400 సీట్లు అడుగుతున్నారని మోడీ సర్కారు ఎన్ని కుట్రలు చేసినా అది కుదరదని మీ కుట్రలను తెలంగాణ ప్రజలు తిప్పికొడతారన్నారు. ఢిల్లీ పోలీసులను ఉపయోగించిమనల్ని భయపెట్టాలని చూస్తున్నారని ఇక్కడ బిజెపి ఎంపీలు ఉన్నారు కదా తెలంగాణ రాష్ట్రంలో ఎందుకు కేసులు పెట్టలేదని ప్రశ్నించారు. గతంలో జరిగిన ఎన్నికల కంటే ఈ లోక్సభ ఎన్నికలు ఆశామాషి ఎన్నికలు కావన్నారు. బిజెపి 400 సీట్లు గెలవడం ద్వారా రాజ్యాంగాన్ని మార్చేసి దళితులు ,బలహీన వర్గాల రిజర్వేషన్లు ఎత్తేసి ఈ దేశాన్ని పెట్టుబడుదారులకు అమ్మేయాలని చేస్తున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్రలో ఎంతోమంది మేధావులు కలిసి మాట్లాడి కులగలను అంశంపై నిర్ణయం తీసుకున్నారన్నారు. సామాజిక స్పృహతో న్యాయం చేయాలని ఉద్దేశంతోనే బీసీ కులగరణ చేపడతామని అధికారం ఇవ్వాలని కోరితే పది సంవత్సరాలు రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి రాష్ట్రాన్ని దోచుకున్న కేసీఆర్ కుటుంబం నుండి ప్రజలు విముక్తి కల్పించి ఇంది రమ్మ రాజ్యాన్ని తెలంగాణ ప్రజలు తీసుకువచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ దళితులు ,గిరిజనులు మైనారిటీలకు రిజర్వేషన్లు ఇచ్చి ఆదుకుంటే వాటిని బిజెపి విచ్ఛిన్నంచేయాలని చూస్తున్నది అన్నారు. రాష్ట్రంలో బీసీ గనను మంత్రివర్గం చేపట్టిందని ఇది పూర్తికాగానే రిజర్వేషన్ అమలు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ చేస్తున్న ఆరు గ్యారెంటీల అమలు తోపాటు అభివృద్ధి చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నిజామాబాద్ ఎంపీగా తాటిపర్తి జీవన్ రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించాలన్నారు. జీవన్ రెడ్డి గెలుపుతో కేంద్రంలో రాహుల్ గాంధీ నాయకత్వంలో కేంద్ర మంత్రి అవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, అట్లూరి లక్ష్మణ్ కుమార్, షబ్బీర్ అలీ, బాల్కొండ మాజీ ఎమ్మెల్యే అనిల్ కుమార్, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగ రావు, సీనియర్ నాయకులు కృష్ణారావు, కల్వకుంట్ల సుజిత్ రావు, కొమిరెడ్డి కరంచంద్, జేఎన్ వెంకట్, చిన్నమనేని శ్రీనివాసరావు, కోరుట్ల పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ గౌడ్, మండల అధ్యక్షుడు కొంతం రాజం, మున్సిపల్ కౌన్సిలర్లు నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ బూడిద నుండి లంచాలు తీసుకున్న ఘనత పొన్నం ప్రభాకర్ దే

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి పొన్నం కాలుగాలిన పిల్లిలా మాట్లాడు తున్నరనీ అన్నారు. బండి సంజయ్ చేసిన అభివృద్ధి, పోరాటాలను చూసి ఓర్వలేక అవినీతి ఆరోపణలు చేస్తున్నడు.ఓ ట్రావెల్స్ అధినేత నుండి రూ.కోటిన్నర విలువైన కారును తీసుకున్నది నిజం కాదా? అని ప్రశ్నించారు.పొన్నం ప్రభాకర్ పెద్ద అవినీతిపరుడు, బూడిద తీసుకెళ్లే లారీలను ఆపేసి కాంట్రాక్టర్ను బెదిరించి తొలుత రూ.2 కోట్లు వసూలు చేసిన మాట వాస్తవం కాదా?...ఆ డబ్బులు సరిపోలేదని మరో రూ.6 కోట్లు వసూలు చేసింది నిజం కాదా? ...ఆయనతోపాటు కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఇద్దరు కాంట్రాక్టర్ ను బెదిరించి డబ్బులు వసూలు చేసింది నిజం కాదా?.. అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే స్కాముల పార్టీ కేరాఫ్ స్కాంగ్రెస్... 2జీ, సహారా, బొగ్గు, ఈఎస్ఐ స్కాంలతో దేశాన్ని భ్రష్టు పట్టించిన పార్టీ కాంగ్రెస్... మంత్రి పొన్నం ప్రభాకర్ చివరకు బూడిదను కూడా వదలకుండా స్కాం చేస్తున్నరంటే.. కాంగ్రెస్ నేతలు ఎంతగా దిగజారారో ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు.గత ఎన్నికల్లో టిక్కెట్లు ఇస్తామని కొంతమంది కాంగ్రెస్ నేతల వద్ద డబ్బులు వసూలు చేసింది నిజం కాదా?...ఎమ్మెస్సార్ మనవడు రోహిత్కు టిక్కెట్ ఇప్పిస్తానంటూ రూ.10 కోట్లదాకా ఖర్చు పెట్టించింది వాస్తవం కాదా ..కాంగ్రెస్ ఎంపీ టిక్కెట్ ఇచ్చినందుకు వెలిచాల రాజేందర్ వద్ద రూ.కోట్లాది రూపాయలు డబ్బులు వసూలు చేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు. గ్రానైట్ లీజు పేరుతో క్వారీ యజమానులకు లాభం రాకుండా కుటుంబ సభ్యులకు దోచి పెట్టింది నిజం కాదా? అని అన్నారు.మంత్రి పొన్నం అవినీతి ఆరోపణలు, వ్యవహారశైలిని చూసి కాంగ్రెస్ నేతలే అసహ్యించుకుంటున్నారు.చివరకు నాటి మంత్రి గంగులతో నీకు లాలూచీ ఉన్న మాట వాస్తవం కాదా?...గంగుల వద్ద రూ. 5 కోట్లు తీసుకుని హుస్నాబాద్ కు పారిపోయిన మాట నిజం కాదా? అని ప్రశ్నించారు.చివరకు జర్నలిస్టులకు బీపీఎల్ కోటా ఇచ్చిన భూములపై కన్నేసి లేని వివాదాన్ని సృష్టించి విలేకరుల పొట్టకొడుతున్న మాట నిజం కాదా? అని ప్రశ్నించారు.ఎవరు దొరికితే వాళ్లకు గుండు కొట్టి దోచుకోవడమే పొన్నం ప్రభాకర్ పని.. ఎన్ఎస్ యూఐ నాయకుడిగా ఉంటూ ఎవరు అధికారంలో ఉంటే వాళ్లకు సాగిలపడి డబ్బులు దండుకుని విద్యార్థి ఉద్యమాలను నీరుగార్చిన చరిత్ర పొన్నం ప్రభాకర్ దే అని అన్నారు. అవినీతి మరకలన్నీ అంటించుకుని అవినీతికి పాల్పడుతూ, ప్రకృతి సంపదను దోచుకుని క్విడ్ ప్రో క్రో చేస్తున్న మీరా బండి సంజయ్ గురించి మాట్లాడేది?పొన్నం ప్రభాకర్ తన స్వార్థం కోసం కాంగ్రెస్ ను కూడా తాకట్టే పెట్ట ఘనడు...బూడిద స్కాంపై అవసరమైతే సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాం...అవసరమైతే సీబీఐకి లేఖ రాస్తామని అన్నారు.బీజేపీ వార్ వన్ సైడ్... నార్త్ లో క్లీన్ స్వీప్ చేయబోతొంది. సౌత్ లోనూ మెజారిటీ స్థానాలు గెలవడం తథ్యం...బీజేపీకి భయపడే అమేథి నుండి కేరళలోని వయనాడ్ కు పారిపోయిన చరిత్ర రాహుల్ గాంధీదే అని అన్నారు.రిజర్వేషన్లపై ఫేక్ వీడియోలు సృష్టించి ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్న నీచమైన పార్టీ కాంగ్రెస్...అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించిన పార్టీ కాంగ్రెస్. ఆయన పార్థివ దేహాన్ని కూడా ఢిల్లీలో ఉంచకుండా తరలించిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు.

# ఆర్జీ-3 ఏరియా బొగ్గు ఉత్పత్తి 93 శాతం

## -ఏపిఎ ఏరియా బొగ్గు ఉత్పత్తి 48 శాతం -జిఎం నరేంద్ర సుధాకరరావు



**సూర్య, సెంటినరీ కాలనీ 08 :**

సింగరేణి సంస్థ ఏప్రిల్ నెలలో ఆర్జీ-3 ఏరియా బొగ్గు ఉత్పత్తి 93 శాతం మరియు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా బొగ్గు ఉత్పత్తి 48 శాతం సాధించడం జరిగిందని జీఎం నరేంద్ర సుధాకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ నెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా వివరాలను ఆర్జీ-3 %ఉ% ఏపిఏ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. జీఎం నరేంద్ర సుధాకర రావు మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో ఆర్జీ-3 ఏరియాకు నిర్దేశించిన 5.38 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 5.03 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించి 93 శాతం, బొగ్గు ఉత్పత్తి తో పాటు 100 శాతం మట్టి తీయడం జరిగిందని తెలిపారు. 7.44 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. అలాగే అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఏప్రిల్ నెలకు నిర్దేశించిన 1.68 లక్షల టన్నులకు గాను 0.80 లక్షల టన్నులతో 48 శాతం బొగ్గు ఉత్పత్తి తో పాటు 0.57 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. ఉద్యోగులందరూ బాధ్యతా యుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలన్నారు.

# ఎన్నికలకు అన్ని సిద్ధం చేయండి..

(మొదటి పేజీ తరువాయి)

అన్ని జిల్లాల కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. 85 సంవత్సరాలు దాటిన వయోవృద్ధుల కోసం హెూమ్ ఓటింగ్ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ ప్రక్రియ ఈ నెల 3 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో కలెక్టర్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. వయోవృద్ధులు, దివ్యాంగులు ఓటు హక్కు సద్వినియోగం చేసుకునేలా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని పేర్కొన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న పోలింగ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఉద్యోగులు అందరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని సూచించారు. అదే విధంగా పోలింగ్ స్టేషన్లల్లో అన్ని వసతులు కల్పించాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి పక్కాగా అమలయ్యేలా కృషి చేయాలని తెలిపారు. ఉల్లంఘన జరిగిన చోట కఠినంగా వ్యవహరించాలని సూచించారు. చెక్ పోస్ట్ ల వద్ద గట్టిగా నిఘా ఏర్పాటు చేసి తనిఖీలు విస్తృతంగా చేపట్టాలని తెలిపారు. ఎన్నికల పూర్తయ్యే వరకు అధికారులు అంతా ప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఏ సమయంలోనైనా వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ముఖ్య పాత్ర పోషించే ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్స్ సిద్ధం చేసి ఉంచాలని పేర్కొన్నారు. అభ్యర్థులు ఎక్కువ ఉన్నచోట అదనంగా కూడా యంత్రాలను రిజర్వుగా ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డీఆర్ఓ పవన్ కుమార్, జడ్పి సీఈవో శ్రీనివాస్, పరిశ్రమల శాఖ జిఎం నవీన్ కుమార్, డీఐఓ శివరాములు, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోడలిని గొంతు కోసి చంపిన మామ

(మొదటి పేజీ తరువాయి)

అనుమానంతో మామ రాజిరెడ్డి కోడలు మౌనికను హత్య చేసినట్టు స్థానికంగా చర్చ కొనసాగుతుంది. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాలకు తరలించి, కుటుంబ సభ్యుల ఫిర్యాదుమెరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బీఆర్ఎస్ నాయకులు పై దాడి అమానుషం

## -పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరపాలి

## -బీఆర్ఎస్ నాయకులు డిమాండ్

**సూర్య, సెంటినరీ కాలనీ 04 :**

రామగిరి మండలం బేగంపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ భర్త టిఆర్ఎస్ నాయకులు బుర్ర శంకర్ గౌడ్ పై కాంగ్రెస్ నాయకుడు చేసిన దాడి పై పోలీసులు నిష్పక్షపాత విచారణ జరపాలని రామగిరి మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంకేషి రవీందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం సెంటినరీ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బేగంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు దాసరి శివ అనే వ్యక్తి అతని తమ్ముడు శ్రీనివాస్ తో కలిసి గ్రామ తాజా మాజీ సర్పంచ్ భర్త బిఆర్ఎస్ నాయకుడు బుర్ర శంకర్ గౌడ్ పై ఒక పథకం ప్రకారం దాడి చేసి అతని అంతం మొందించాలని చూసాడని పేర్కొన్నారు. గతంలోనూ అనేకమార్లు శంకర్ గౌడ్ పై దాడులకు పాల్పడగా శివ పై పలుమార్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ గుండాలు టిఆర్ఎస్ నాయకులు పై దాడులు చేస్తున్నారని పోలీసులు తమకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు. శంకర్ గౌడ్ పై దాడి విషయంలో పోలీసులు చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో తాము తమ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు చేస్తామని తెలిపారు. అలాగే బుర్ర శంకర్ గౌడ్ మాట్లాడుతూ మేడే ను పురస్కరించుకొని గ్రామంలో హమాలీ కార్మికులు ఏర్పాటు చేసుకున్న కార్యక్రమానికి వారి పిలుపు మేరకు తాను అక్కడికి వెళ్లగా అక్కడికి వచ్చిన ప్రచార రథం లోని కళాకారులను హమాలి కార్మికులు మే డే పురస్కరించుకుని పాట ఆలపించవలసిందిగా కోరారని తెలిపారు. దానికి అక్కడే ఉన్న శివ అభ్యంతరం తెలుపగా తాను వెంటనే పాట ఆపాలని కోరుతున్న సమయంలో తనపై అకస్మాత్తుగా దాడి చేసి గాయపరిచారని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు మేదరవేణి కుమార్ యాదవ్, మారగోని కుమారస్వామి, గాజుల ప్రసాద్, కాపురబోయిన భాస్కర్, దామెర శీను,పెయ్యాల ఓదేలు, బత్తిని ప్రభాకర్, రాచకొండ లక్ష్మణ్,బుర్ర రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# అబద్ధాల ప్రచారానికి రేవంత్ రెడ్డి బ్రాండ్ అంబాసిడర్

## -బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనికిమాలిన రాజకీయ ఉపన్యాసం చేశారనీ, రిజర్వేషన్ల అంశంపై అవాస్తవాలను ప్రచారం చేయడానికి సీఎం బ్రాండ్ అంబాసిడర్ గా మారారని బిజెపి జిల్లా అధ్యక్షుడి గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు. జమ్మికుంటలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులాలను రెచ్చగొడుతున్నాడనీ, రిజర్వేషన్ల అంశంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఏం మాట్లాడారు, వాస్తవమేందో ఆ వాస్తవ మైందో తెలుసుకోలేని స్థితిలో ముఖ్యమంత్రి ఉండడం దురదృష్టకరమన్నారు.సోషల్ మీడియాలో వచ్చిన మార్ఫింగ్ ఆడియో వీడియో ను పట్టుకొని సీఎం వేలాడుతున్నారన్నారనీ, .ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి స్వార్థ రాజకీయాల కోసం బిజెపి పై విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారెంటీలు అమలు చేయడం చేత కాక కాంగ్రెస్ ప్రభుత్వం పనికిమాలిన రాజకీయాలను చేస్తుందనీ, ముఖ్యంగా జరగబోయే ఎన్నికల కోసం ప్రజలను తప్పుదారి పట్టించడానికి మార్గాలను వెతుక్కుంటుందన్నారు. మతపరమైన రిజర్వేషన్లపై బిజెపి మాట్లాడితే మాట్లాడితే దాన్ని తప్పుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని బిజెపి గౌరవిస్తుందని, అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను గుర్తుంచుకొని బిజెపి మోదీ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టిందన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ను గుండు అర గుండు అని వ్యాఖ్యానించడం ఆయన సంస్కారానికి నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూటకో మాట మాట్లాడుతున్నారని, ఎన్నికల సందర్భంగా రైతుల రుణమాఫీ విషయంలో చెప్పిందొకటి నేడు జరుగుతుందో ఒకటన్నారు. వంద రోజుల్లో అమలు చేయని వాళ్ళు ఆగస్టు 15 వరకు రుణమాఫీ చేస్తామని రైతాంగాన్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారనీ, ఎన్నికల తర్వాత రైతు రుణమాఫీ ఎగనామం పెట్టే పరిస్థితుల్లో కాంగ్రెస్ ఉందన్నారు. నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తామంటే కాంగ్రెస్ పార్టీయే అడ్డుకుందన్నారు. ప్రస్తుతం తాలు,తరుగు, తేమ పేరిట వడ్ల కొనుగోళ్లలో రైతాంగాన్ని కాంగ్రెస్ దోచుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం ప్రబారి పెసరు విజయచందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి,జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్,జ మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కోరే రవీందర్, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి ఠాగూర్ రాజేష్, జడల శ్రీనివాస్, పల్లపు రవి, కొమ్ము అశోక్,కైలాసకోటి గణేష్, పరిపాటి కొండల్ రెడ్డి,తుర్పాటి రాజు,తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఉప సర్పంచ్ పొన్నం అనీల్ గౌడ్

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామానికీ చెందిన మోతే మల్లమ్మ ఇటీవలే పాము కాటుతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని బుధవారం ఉదయం మాజీ ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ పరామర్శించి మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు నాంపల్లి శంకర్, కొలిపాక రాజమౌళి, నార్ల అశోక్, గుర్రం జగదీష్, బినపల్లి బాలయ్య, గుంటి రామచంద్రం, రావుల మల్లేశం, భౌతు గంగాధర్, నాంపల్లి తిరుపతి, బూడిద కిషోర్, గోదారి కుమార్, ఎండి అబ్బాస్, దరిపల్లి వేణు కుమార్, ఇజ్జగిరి కనుకయ్య, నాంపల్లి జగన్, నాంపల్లి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి

### -చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలంలోని చాకుంట, వెదురుగట్ట, భూపాల పట్నం గ్రామాల్లో కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు మద్దతుగా కాంగ్రెస్ శ్రేణులతో కలసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన 100 రోజుల్లోపే ఇచ్చిన హామీలన్నీ పూర్తి చేసేలా చర్యలు చేపట్టామన్నారు. కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కాబోతున్నారని డబల్ ఇంజన్ సర్కార్ వల్ల మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గతంలో ఎమ్మెల్యేగా , ఎమ్మెల్సీగా సేవలందించి ప్రజా సేవే లక్ష్యంగా పనిచేసిన జగపతిరావు తనయుడిగా, చొప్పదండి నియోజకవర్గానికి చెందిన వ్యక్తిగా ఇక్కడినుండి అత్యధిక మెజారిటీ ఇవ్వాల్సిన బాధ్యత మన అందరి పైనా ఉందన్నారు. రాబోవు రోజుల్లో గ్రామాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు చొప్పదండి మండలాన్ని నియోజకవర్గంలోనే మొదటి స్థానంలో ఉంచుతానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ శ్రేణులతో పాటు మండల, జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,మునిగాల చందు,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం, మునిగాల సుధాకర్ గౌడ్,కొట్టె అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన 7వ డివిజన్ కార్పొరేటర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల పద్మ, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్, కాంగ్రెస్ పార్టీ మాజీ టౌన్ ప్రెసిడెంట్ ఆకుల ప్రకాష్ బుదవారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. వారితో పాటు బీఆర్ఎస్ నాయకులు పెందోట నరసింహచారీ, ఆకుల ఉదయ్, వాసాల హరీశ్, ఏధులపురం శంకరా చారీ, సూఫీయాన్, పసుపులేటి అనూష, కాసరపు కిరణ్, గండి గణేష్ తదితరలున్నారు.

## బీసీల సమస్యలను పరిష్కరించే అభ్యర్థికే మా మద్దతు

### -బీసీ సంఘాల జెఏసి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బీసీ సమస్యల పరిష్కారానికి కృషి చేసే అభ్యర్థికే పార్లమెంట్ ఎన్నికల్లో మద్దతు ఇస్తామని బీసీ సంఘాల జెఏసి నాయకులు తెలిపారు. బుధవారం కరీంనగర్ లోని ఒక హోటల్లో బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకుడు రాచమల్ల రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన వివిధ బీసీ సంఘాల నాయకుల సమావేశంలో బీసీ సంఘాల జెఏసి సీనియర్ నాయకుడు కేశిపెద్ది శ్రీధర్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జిల్లాలోని అలాగే రాష్ట్ర మరియు దేశంలోని ఓబీసీల సమస్యల పరిష్కారానికి కృషి చేసే అభ్యర్థికే మా మద్దతు ఉంటుందని అన్నారు.కేంద్రంలో ఓబీసీ లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని అలాగే మహిళా బిల్లులో బీసీ మహిళా కోటా స్పష్టంగా పొందుపరచాలని అన్నారు.బీసీ కులగనన చేపట్టి చట్ట సభల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల ఏర్పాటుకు మద్దతు తెలిపే అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారి , రవీంద్ర చారి తదితరులు పాల్గొన్నారు..

## క్రీడాకారులకు దుస్తులు పంపిణీ

**సూర్య గంగాధర / కరీంనగర్ ప్రతినిధి**



గంగాధర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత క్రికెట్ శిక్షణ శిభిరంలో భాగంగా నిర్వహించే క్రికెట్ మ్యాచ్ కు జూనియర్ క్రీడాకారులకు గుజ్జేటి లవ కుమార్ వారి అన్న గుజ్జేటి మహేష్ జ్ఞాపకార్థం క్రీడా దుస్తులు, క్రీడాకారులకు పుటుకం రవీంద్రనాథ్ ఠాగూర్ మెమోంటోస్,మ్యాచ్ కి సంబదించిన గ్రేస్ బంతులను ఆదిపెల్లి పృథ్వీధర్ గౌడ్, ఆదిపెల్లి నరేష్,పండ్లను జనగాం గోపాల్ రెడ్డి అందజేయడం జరుగుతుంది. వారికీ గంగాధర సీనియర్ క్రికెట్ అసోసియేషన్ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ప్రత్యేకంగా సమ్మర్ కోచింగ్ నిర్వహిస్తున్న గంట విజయ్ కి క్రీడాకారుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కార్మికులను ముంచి కార్పొరేట్ల బొజ్జ నింపే బిజెపిని ఓడించండి

### -సిపిఎం మానకొండూర్ జోన్ కార్యదర్శి సుంకరి సంపత్

**సూర్య తిమ్మాపూర్**



కార్మికుల సంక్షేమానికి కోత పెట్టి కార్పొరేట్ సంస్థల బొజ్జలు నింపే బిజె పిని ఈ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడిం చాలని సిపిఎం పార్టీ మాన కొండూరు జోన్ కార్యదర్శి సుంకరి సంపత్ కార్మిక కర్షకులకు పిలుపునిచ్చారు.బుదవారం 138వ మేడే దినోత్సవం పురస్కరిం చుకొని పొరండ్ల లో మేడే జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుంకరి సంపత్ మాట్లాడుతూ 1885 వ సంవత్సరంలో పని గంటలు తగ్గిం చాలని పోరాడి సాధించుకున్న రోజు అని అన్నారు. అందుకే మేడే అమరవీరుల స్ఫూర్తితో కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఈ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వాన్ని మోడీని ఓడించాలని పిలుపునిచ్చారు కార్మిక సంక్షేమం కోసం కార్మిక హక్కుల కోసం పనిచేసే ఇండియా కూటమి అభ్యర్థులు గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్మిక కర్షక హక్కుల కోసం ఐక్య ఉద్యమాలే శరణ్యమని అందుకు మనకు మేడే అమర వీరుల స్ఫూర్తి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అమాలి సంఘం అధ్య క్షులు బొజ్జ ఐలయ్య,ఉపాధ్యక్షులు అంతాడుపుల బాలయ్య, ఏర్రల సంపత్, సదిరే సతయ్య,అసొద రాజు, భద్రయ్య, పోచయ్య,ఏర్రాల శ్రీనివాస్,రాజు, తుడిచర్ల నరసయ్య ,శ్రీనివాస్, పర్నంది భూమయ్య, పాల్గొన్నారు.

## మేడే" స్పూర్తితో ప్రజలు పోరాడాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ట్రేడ్ యూనియన్ కో ర్డినేషన్ సెంటర్ (TUCC) అనుబంధం ప్రభుత్వ హాస్పటల్ వర్కర్స్ ఏ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యం లో మే డే జెండావిష్కరణ యూనియన్ గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్ ప్రభుత్వ హాస్పటలో ఘనంగా ఆవిష్కరించారు. మే డే వర్ధిల్లాలి, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి అంటూ పెద్ద ఎత్తున నినాదలు చేయడం జరిగింది.అనంతరం ప్రభుత్వ హాస్పటల్ వర్కర్స్ ఏ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్ మాట్లాడుతూ కార్మిక వర్గ చైతన్యానికి ప్రతిరూపం "మేడే"పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప" అన్న నినాదం కార్మికుల చైతన్యాన్ని రగుల్కొలిపింది అన్నారు. రోజుకి 16 గంటలు, 18 గంటలు పనిచేయలేమనే ఉద్యమానికి ఊపిరులూదింది. ఆఖరికి పాలకవర్గాల మెడలు వంచేలా చేసింది. శ్రమదోపిడీ, బానిసత్వం, వెట్టిచాకిరీ నుంచి విముక్తి చేసిందని అన్నారు. మేడే" స్పూర్తితో పోరాడి సాధించుకున్న 8 గంటల పనిదినం, కార్మిక చట్టాలు, హక్కులను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అల్ ఇండియా యూత్ లీగ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి జి. ప్రశాంత్ కుమార్, కె. బద్రినేత, ప్రభుత్వ హాస్పటల్ యూనియన్ అధ్యక్షులు అరుణ్ కుమార్, కార్యదర్శి కళావతి, ఆసుపత్రి కార్మిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్‌లో ఘనంగా మేడే దినోత్సవ వేడుకలు

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో బుధవారం రోజున 138 వ మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిఐటియు తిమ్మాపూర్ అధ్యక్షులు కె నాగరాజు, ఉపాధ్యక్షులు టి స్వామి, కోశాధికారి బి సది,సభ్యులు హనుమంతు,సంపతి, కొమురయ్య,మహేష్, డి కృష్ణ, రాజయ్య, నర్సయ్య,కొమురయ్య తిరుపతి,కుమార్,వెంకటేష్,మొగిలి, అంజి తదితరులు పాల్గొన్నారు



సూర్య దినపత్రిక

# సూర్య

www.suryaa.com

జగిత్యాల

గురువారం 2 మే 2024

4


# మోడీ తోనే అభివృద్ధి సాధ్యం

## - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి

**సూర్య జగిత్యాల**

మోడీ తోనే అభివృద్ధి సాధ్యమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జి బొగ శ్రావణి ప్రవీణ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం జగిత్యాల అర్బన్,రూరల్ మండల్ ధరూర్ హస్నాబాద్ అంబారిపేట్, తిమ్మాపూర్, కిష్టంపేట్ గ్రామాలలో నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అర్విండ్ కు మద్దతుగా నరేంద్ర మోడీ అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోడీ అంటేనే అభివృద్ధి, మోడీ ఉంటేనే మనకు



అన్ని రకాల లబ్ధి చేకూరుతుందని మోడీ గారు ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ యోజన ద్వారా ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి ఐదు లక్షల రూపాయల ఆరోగ్య భీమాను అందించడం జరుగుతుందన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదించిన ఘనత భారతీయ జనతా పార్టీకి దక్కుతుందని తెలిపారు. పీఎం స్వామి ది ద్వారా 41.420 మంది వీధి వ్యాపారస్తులకు ఎలాంటి పూచికత్తులు లేకుండా రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మే 13 నా జరిగే సార్వత్రిక ఎన్నికలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బలపరిచిన నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ను కమలం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, అర్బన్ జనరల్ సెక్రటరీ తుమ్మల గంగారం, బిజెపి సీనియర్ నాయకులు మ్యాదరి అశోక్, తరాల మహేష్, మెరుగు ఉమేష్, కోడిపెల్లి రవి, కోడిపెల్లి అరవింద్,బాపురపు శేఖర్, బాపురపు గంగన్న, నవీన్, రఘు, భూమేష్ , బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఘనంగా మే డే వేడుకలు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లాలో కార్మిక దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని గోవింద్ పల్లె చౌరస్తాలో ఏ ఐ టీ యూ సి ఆధ్వర్యంలో కార్మికుల దినోత్సవాన్ని జరిపారు. కార్యక్రమంలో వెన్న మహేష్ ,ముక్రం, అథిక్, అక్రం, కోరుకంటి శ్రీనివాస్, రాజు, శంకర్ అసిఫ్ తదితరులు పాల్గొన్నారు. పెగడపల్లి మండల కేంద్రంలో 138 వ ఏ ఐ టీ యూ సి జెండాను సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. పెగడపల్లి మండల కేంద్రంతో పాటు కిచులాటపల్లి, ఎల్లాపూర్ గ్రామాల్లో జెండా ఆవిష్కరణ అనంతరం జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా అసంఘటిత కార్మికులు సంఘటితమై తమ హక్కుల సాధనకై పోరాదలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శనిగారపు ప్రవీణ్ , మండల కన్వీనర్ రాచర్ల సురేష్ మండల నాయకులు విలాసాగరపు రమేష్, ఉప్పులంచ రాము, జుట్టు శేఖర్, మెరుగు శ్రీనివాస్, ఎంపిటిసి బొమ్మన జమున- స్వామి ఐల్నేని సాగర్ రావు,పలుమారు మల్లేశం, పెద్ది రమేష్, బొమ్మనశంకర్, బొమ్మన బాబు, వడ్లూరి రాజయ్య, కోలపురి హనుమంతు, రౌట్ల స్వామి, ఎర్రయ్య, సిగిరి రాజకుమార్, తడగొండ అంజయ్య,రౌట్ల లచ్చయ్య,భోగ అంజయ్య, మల్లారపు అంజయ్య, నంది రాజయ్య, బక్క శెట్టి లచ్చయ్య, మల్లారపు నర్సయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ లో చేరిన వైస్ ఎంపీపీ

**సూర్య మేడిపల్లి/బీమారం**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నట్లు మేడిపల్లి మండల వైస్ ఎంపీపీ దొంతి శ్రీనివాస్,దేశాయ్ పేట్ గ్రామం మాజీ సర్పంచ్ దొంతి వనిత లు బుధవారం రోజు తెలిపారు. వీరు వీరితోపాటు 50మంది అనుచరులతో పాటు కాంగ్రెస్ పార్టీ లో చేరారు.వీరిని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీమారం,మేడిపల్లి రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ లు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ఏనుగు రమేష్ రెడ్డి లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వడ్ల బస్తాల లోడ్ తో వెళుతున్న వ్యాన్ బోల్తా

**సూర్య మేడిపల్లి/బీమారం**



బీమారం మండలం నుండి రైస్ మిల్లు కు వడ్ల బస్తాల లోడ్తో వెళుతున్న వ్యాన్ బుధవారం రోజు రాంగాపూర్ గ్రామం సమీపంలో గల వరద కాలువ మూల మలుపు ప్రాంతంలో ప్రమాదవశాత్తు అదుపు తప్పి వ్యాన్ బోల్తా పడింది.ఈ సంఘటనలో ఎవరికి ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.ప్రతిరోజూ అనేకమైన వాహనాలు ఈ మార్గం గుండా వెళుతుంటాయి.ఈ వరద కాలువపై మూల మలుపు ప్రాంతం ప్రమాదకరంగా ఉండటంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.మూలమలుపును సరిచేసి ప్రమాదాలు జరుగకుండా చూడాలని ప్రజలు కోరుకొంటున్నారు.



## గ్రామాల్లో బి ఆర్ ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

**సూర్య బీర్పూర్**

జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపే లక్ష్యంగా బీర్పూర్ మండలం చిన్న కోల్వాయి,కోమన్ పల్లి గ్రామాలలో బుధవారం ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల గూర్చి వివరిస్తూ,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ లు అమలు కావాలంటే ఈ ఎంపి ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొలుముల రవ ఁణ, పార్టీ మండల అధ్యక్షుడు నారపాక రమేష్, యూత్ మండల పార్టీ అధ్యక్షుడు గాజర్ల రాంచందర్ గౌడ్,మాజి మండల సర్పంచుల ఫోరం నల్ల మహిపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శీలం రమేష్,మండల ఉపాధ్య క్షుడు రామ కిస్ట్ గంగాధర్,మాజి సర్పంచులు చిక్రం రవీందర్,చిక్రం మారు తి, నాయకులు అడేపు రవి కుమార్ చెన్న సంతోష్, కనుకం అగస్టిన్, గట్టు రాజన్న, ఏదుల నర్సయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మెన్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. జగిత్యాల పట్టణంలోని జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో బుధవారం నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అబ్యర్థి జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,ముంజాల రఘువీర్ గౌడ్, శేఖర్,తదితరులు ఉన్నారు.



## జగిత్యాలలో ఘనంగా మే డే వేడుకలు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలో మే డే కార్మిక దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కార్మికుల చెమట కష్టం బంగారం కన్నా ఎక్కువ విలువైనదని, కష్టాన్ని నమ్ముకొని పనిచేస్తూ తను అనుకున్న లక్ష్యాల కోసం శ్రమిస్తున్న ప్రతి కార్మికుడికి మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి సంక్షేమ సంఘం జగిత్యాల నియోజకవర్గం అధ్యక్షులు తిరుపురం రాంచందర్, రాష్ట్ర యూత్ కో ఆర్డినేటర్ హృషికేష్, సిఐటియు జిల్లా కన్వీనర్ ఇందూరు సులోచన, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గర్వందుల రమేష్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు చంద్రశేఖర్, వెంకటాచారి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు మహమ్మద్, సిపిఎం పార్టీ నాయకులు, రైతు సంఘం జిల్లా నాయకులు చంద్రయ్య, కొడిమ్యాల మండల అధ్యక్షులు గుడిసె దేవయ్య, బీడీ కార్మికుల యూనియన్ జిల్లా నాయకురాలు సుజాత, బి.సి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు

**సూర్య జగిత్యాల**



తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో మే డే వేడుకలు నిర్వహించారు. బుధవారం అసోసియేషన్ కార్యాలయంలో ఆరుగురు కార్మిక సీనియర్ సిటీజేన్లను సన్మానిం చారు. ఈ సందర్భంగా టీ సీనియర్ సిటీ జేన్స్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తెలం గాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో చేపట్టిన సకల జనుల సమ్మెలో సింగరేణి,ఆర్టీసీ కార్మికులతో పాటు అన్ని వర్గాల కార్మి కులు ,కర్షకులు అండగా నిలిచారన్నారు.అభివృద్ధిలో కార్మిక రంగానిది కీలక పాత్ర అంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన చట్టాలను వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం, పెన్షనర్ల జిల్లా కార్యదర్శి బొల్లం విజయ్, సీనియర్ సిటీజేన్స్ జిల్లా కోశాధికారి వెలుముల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు పి.సి. హన్మంత్ రెడ్డి, ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు, సత్య నారాయణ,దిండిగాల విఠ్ఠల్,పట్టణ అధ్యక్షుడు పి.సతీశ్ రాజ్, కోశా ధికారి సింగం గంగాధర్,గంగం జలజ, బక్కశెట్టి లక్ష్మీ,మొగులోజి విజయ, ఎం.డి. ఎక్బాల్,సయ్యద్ యూసుఫ్, యాకూబ్ హుస్సేన్,డేవిడ్,సామ సత్యం రావు, చిట్ల గంగాదర్ ,సీనియర్ సిటీజేన్స్,కార్మిక,కర్షక ,శ్రామిక వర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే ఉత్సవాలు

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో మేడే మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భీమన్న ఎర్రజెండాను మిఠాయిలను పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నిజామాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి మీ సత్యక్క మాట్లాడుతూ ప్రపంచంలో కార్మికులు అనేక పోరాటాలు చేసి పనిగంటలు తగ్గించుకొని 40 చట్టాలను తీసుకొచ్చి వాటిని తుంగలో తొక్కి బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక చట్టాలను తుంగలో తొక్కి రైతులను కార్మికులను మోసం చేసి ఈరోజు మళ్లీ ఎన్నికల్లో అధికారం కోసం అనేక రకాల కుట్రలు చేస్తూ కార్మికులను అనుగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఈ ప్రయత్నాన్ని అడ్డుకోవాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సిపిఎంఎల్ మాస్ లైన్ నిజామాబాద్ జిల్లా నాయకులు సారా సురేష్ మాట్లాడుతూ అమెరికా దేశంలో శ్రీకాకుళం లో కార్మికులు పని గంటలు తగ్గింపు కోసం పోరాటం చేసిన సందర్భంగా అక్కడి ప్రభుత్వం ఉద్యమాన్ని అణచడం కోసం ఐదుగురు కార్మికుల్ని పొట్టన పెట్టుకున్నారని ఆనాటి పోరాటమే నేడు ప్రపంచవ్యాప్తంగా వారి ఆశయాన్ని నెరవేరుస్తామని అమరుల ఆశయాలు వృధా పోవని ఈరోజు వరకు కార్మికుల పోరాటం చేస్తూనే ఉన్నారని గుర్తు చేశారు .ఈ సమావేశంలో నరేందర్ రాజేశ్వర్ బీడీ కార్మికులు బీడీ ప్యాకర్స్ పాల్గొన్నారు.



సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

గురువారం 2 మే 2024




# మోస పూరిత మాటలతో అధికారంలోకి కాంగ్రెస్....

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మోస పూరిత మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి గద్దె నెక్కిన కాంగ్రెస్ పార్టీ కి పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తగిన బుద్ధి చెప్పాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి మండలంలోని రాంపల్లి ,హనుమంతుని పేట మరియు భోజన్న పేట గ్రామాలలో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లోని మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి కొప్పుల ఈశ్వర్ ని



గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .బీఅర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు...అనంతరం కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, వైస్ ఎంపీపీ రాజయ్య, యూత్ అధ్యక్షులు కొయ్యడ విక్రమ్,ధర్మపురి,మాజీ సర్పంచ్ లు తీగల సదయ్య, మేకల లక్ష్మణ్, ఆవుల కిషన్, నాయకులు మేకల కుమార్, బాలసాని ఈశ్వర్ గౌడ్,కల్వల తిరుపతి,కనకయ్య, కిట్టు యాదవ్, బయ్య కొమురయ్య,తిరుపతి,మోహన్, శేఖర్,సంతోష్,రవి,బాలసాని కుమార్, దామ రమేష్, కుమార్, ఆవుల రమేష్, బాలసాని అంజయ్య, ప్రవీణ్, కాల్వ కొంరయ్య, రవీందర్ రెడ్డి, నరేష్, పల్లె సతీష్, నారాయణ, నర్ర రాజయ్య ,బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల హామీలను కాంగ్రెస్ పార్టీ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమలు చేస్తున్నా రని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీలు ఈద రాజమ్మ సత్యనారాయణరెడ్డి, బాలె మల్లీశ్వరి సమ్మయ్య లు అన్నారు. బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామ పరిధిలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ కూలీల వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదేశాల మేరకు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట కు కట్టుబడి ఉందని 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని వచ్చే పంద్రాగస్టు వరకు రూ 2 లక్షల వరకు రైతుల రుణాలు మాఫీ చేస్తుందని, అదేవిధంగా వచ్చే వర్షా కాలం పంట నుండి ప్రతి క్వింటాలుకు రూ 500 బోనస్ కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుందని ముఖ్యమంత్రి వాగ్దానం చేశారని కూలీలకు గుర్తు చేశారు. ఉపాధి హామీ పథకం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రారంభించారని, కూలీ దినాలను పెంచి రోజువారి కూలి రూ 4 వందలు చెల్లిస్తుందని సోనియా గాంధీ హామీ ఇచ్చారని తెలిపారు. వచ్చే నెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగారం గ్రామ శాఖ అధ్యక్షులు నేదురు రమేష్ ,మాజీ వార్డు సభ్యులు రానవేన రవి, చీర ఓదేలు నాయకులు ఆవుల రామన్న తదితరులున్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మహిళా సాధికారతపై అవగాహన...

**- ఎండాకాలం దృష్ట్యా ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు పంపిణీ**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామంలో బుధవారం ఉపాధి హామీ కూలీలతో మహిళా సాధికారిత, గ్రామాభివృద్ధి కొరకై ప్రతి ఒక్కరూ తోడ్పడాలని మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్స్ లిటరసి ఎస్.సంధ్య అన్నారు. మహిళా సాధికారత కేంద్రం కో-ఆర్డినేటర్ దయా అరుణ, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్స్ లిటరసి ఎస్.సంధ్య మాట్లాడుతూ మహిళలు వ్యక్తిగత పరిశుభ్రత, సైబర్ నేరాల పైన అవగాహన కలిగి ఉండాలని, అలాగే బాలికల చదువు ప్రాముఖ్యత, బాల్య వివాహాల నిషేధం గురించి వివరిస్తూ, పని ప్రదేశాలల్లో మహిళలపై హింస, దాడులు జరిగినప్పుడు సంప్రదించవలసిన హెల్ప్ లైన్, టోల్ ఫ్రీ నెంబర్స్, సఖీ కేంద్రం సేవలు, అంగన్వాడి సేవలు, చైల్డ్, వయోవృద్ధులు, వికలాంగుల సంరక్షణ అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లబ్ధి, బీమా పథకాలపైన అవగాహన కల్పిస్తూ వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం ఎండాకాలం దృష్ట్యా ఎండ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ, ఉపాధి హామీ కూలీలకు ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సి.హెచ్.శ్రీదర్, ఫీల్డ్ అసిస్టెంట్ సంపత్, అంగన్వాడీ టీచర్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మంథని సబ్టేషన్ లో సిటీ ఫీడర్ బ్రేకర్ బ్లాస్ట్ తో విద్యుత్ కు అంతరాయం

**- యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయించిన ఎన్పిడిసిఎల్ ఎస్ఈ సుదర్శన్**

**సూర్య మంథని**



మంథని సబ్ స్టేషన్ పరిధిలోని 33/11 కె.వి ఎస్ ఎస్ లో కాకర్లపల్లి ఫీడర్ సిటీ బ్లాస్ట్ కావడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ట్రాన్స్ఫార్మర్ లో ఆయిల్ ఫైరింగ్ కావడంతో మంథని టౌన్ తో పాటు కాకర్లపల్లి, సూరయ్యపల్లి, గంగాపురి లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ విషయంలో వెంటనే స్పందించిన పెద్దపల్లి ఎస్ ఈ బొంకూర్ సుదర్శన్ సబ్ స్టేషన్ సందర్శించి మంథని డి ఈ ఈశ్వర ప్రసాద్, ఏ ఈ చిన్నాల మల్లయ్య లతో పరిస్థితిని సమీక్షించారు.ఉదయం10గంటలకుబ్లాస్టింగ్ వల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగగా ఎస్ ఈ యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయించి 11 గంటలకు సరఫరా ఇవ్వడం జరిగింది. ఫీడర్ బ్రేకర్ సిటీ బ్లాస్ట్ కావడంతో ఫైర్ స్టేషన్ అధికారి సదానందం తమ సిబ్బందితో హుటాహుటిన సబ్ స్టేషన్ ప్రాంతానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏఈ మల్లయ్య మాట్లాడుతూ ఎండల తీవ్రత అధికమవడంతో ట్రాన్స్ఫార్మర్లలో ఆయిల్ లీకేజ్ వల్ల ఇలాంటి సంఘటనలు జరుగు తున్నాయని తెలిపారు. విషయం తెలిసిన వెంటనే పెద్దపల్లి ఎస్ ఈ సుదర్శన్, డి ఈ ఈశ్వర ప్రసాద్ సంఘటనస్థలానికి చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షించారని ఆయన తెలిపారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నా కూడా విద్యుత్ సిబ్బంది సకాలంలో పనులు పూర్తి చేయడం మూలంగా విద్యుత్ సరఫరా కొనసాగించగలిగామని ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మేడే వేడుకల్లో పాల్గొని మాట్లాడుతూ కార్మిక హక్కుల సాధన కోసం ప్రాణాలు అర్పించిన చికాగో అమరవీరులను స్మరించుకోవడం శ్రమజీవులకు అండగా నిలిచే ఎర్రజెండా ఆవిర్భవించిన రోజే మేడే ప్రత్యేకత అన్నారు. 1886లో జరిగిన మేడే పోరాటస్ఫూర్తితో ప్రపంచంలోనే అనేక దేశాల్లో కష్టజీవులు ఎర్రజెండాను చేత బోని తమ హక్కులు సౌకర్యాలు చట్టాల కోసం పోరాడారని అందులో భాగంగా 1920లో భారత దేశంలోకి ఎర్రజెండా వచ్చిందన్నారు. స్వాతంత్రానికి ముందు తర్వాత దేశంలోని అనేక పోరాటాలు ఉద్యమాలు సమ్మెలు ప్రాణ త్యాగాలు చేసి చట్టాలు హక్కులు సౌకర్యాలు భారత కార్మిక వర్గం సాధించుకుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి ఎంపీటీసీలు గూడేపు జనార్దన్ రెడ్డి, కొల్లూరి రమ రాజమల్లు, నాయకులు డొంకెన మొగిలి, పోచాల సదానందం, ఆరెల్లిరమేష్,మొగిలి సదానందం, సిఐటియు మండల అధ్యక్షులు మంద రాజేందర్, కోశాధికారి అంబాల లక్ష్మణ్ ఉపాధ్యక్షులు చెప్పాల మహేష్, కలవేన గట్టయ్య, రామస్వామి, మధునయ్య, లత, రవి, సది, రాజు, లక్ష్మీ నర్సు, లక్ష్మణ్ ,రాజేందర్ గ్రామపంచాయతీల సిబ్బంది, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.






## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకి ప్రతీ ఒక్కరు కృషి చేయాలి

**-ఎంహెడి రాష్ట్ర అధ్యక్షుడు సునిల్**

**సూర్య-పెద్దపల్లి టౌన్**

పెద్దపల్లి పార్లెమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ గెలుపుకి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునిల్ మాదిగా పిలుపునిచ్చారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో బుదవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సునిల్ మాట్లాడుతూ, వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన బిజెపి పార్టీ, హామీని విస్మరించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వర్గీకరణ విషయంలో స్పష్టమైన హామీ ఇచ్చినందున ఆ పార్టీకి మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. మరో సారి అధికారంలోని వస్తే రాజ్యాంగం మారుస్తామని, రిజర్వేషన్లు ఎత్తివే సామని బిజెపి నేతలు ప్రకటించడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలో మాదిగ ఓట్లు కీలకంగా మారాయని, మాదిగలు ఏక తాటిపై నిలిచి వంశీకి ఓట్లు వేయాలని కోరారు. ఒక విజన్ కలిగిన నేతగా వంశీ నియోజకవర్గ అభివృద్ధి చేస్తాడని, యువతకు ఉపాధి కల్పన, లెదర్ పార్కు ఏర్పాటు కొరకు శక్తివంచన లేకుండా కష్టపడుతున్నాడని వివరించారు. నియోజకవర్గంలోని అన్ని కేంద్రాల్లో మాదిగ భవనాల నిర్మాణం చేయించడానికి వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చినట్లు సునిల్ పేర్కొన్నరు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్లూరి శ్రీనివాస్, నాయకులు చిలుక రాజెసహం, కండె కుమారస్వామి, పోతర్ల కొమురయ్య, గంగారపు శంకర్, ఆసంపల్లి కనుకయ్య, ఆసంపల్లి తిరుపతి, దాసరి ఓదెలు, తాండ్ర శంకర్, క్యాదాసి లచ్చుయ్య, వంశీ, శంకరయ్య, సంపత్, రాజయ్య, పాల్గొన్నారు.

## ఘనంగా మేడే ఉత్సవాలు

**సూర్య పెద్దపల్లి టౌన్**



భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఘనంగా మేడే ఉత్సవాలు నిర్వహించారు. జెండా చౌరస్తా , ప్రభుత్వ హాస్పిటల్, బస్టాండ్ దగ్గర సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు కనిసవేతనం 26వేల రూపాయలను ఇవ్వాలని, సమాన పనికి సమనవేతనం ఇవ్వాలని, కార్మిక హక్కులను కాపాడాలని కేంద్ర ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఉదయ్, ఏఐటీయూసీ నాయకులు బుద్దుల రమేష్, మానస్ కుమార్ , అంజి, పుసాల రమేష్, గుండేటి రమేష్ , రాజు, ఓదేలు, అంజమ్మ , మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి.

**మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలోనే గ్రామాలు అబి.వృద్ధి చెందుతాయని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపిపి గోపగాని సారయ్య గౌడ్ అన్నారు. బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండల పార్టీ అధ్య క్షుడు గాజనవెన సదయ్యతో కలిసి లక్ష్మీపూర్, పెద్దంపేట్, రాయపేట్ గ్రామాలలో జరుగుతున్న జాతీయ ఉపాధి హామీ పనులు వద్దకు వెళ్లి రైతు కూలీలతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశి కృష్ణ చేతి గుర్తు పైన మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రం లో ఉంటే అనేక సంక్షేమ పథకాలు రైతు కూలీలకు, రైతులకు, ఉపాధి హామీ కూలీలకు, మహిళ సోదరులకు,నిరుద్యోగ యువతీ యువకులకు న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొన్న జరిగినటువంటి శాసనసభ ఎన్నికల్లో ఎట్లయితే మీరు విజయరామారావు ను అధిక మెజారిటీ తో గెలిపించారు ఇప్పుడు కూడా అదే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవంత్ రెడ్డి బలపరిచినటువంటి గడ్డం వంశీకృష్ణ ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ప్రారంభించిన ఉపాధి హామీ పథకంతో నేడు అనేక మంది కూలీలు లబ్ధి పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, మాజీ సర్పంచ్ దాసరి స్వామి, కొండిళ్ల ప్రశాంత్, తాండ్ర కృష్ణ, భూమిరెడ్డి,ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సరైన ఆధారాలు సమర్పిస్తే నగదు విడుదల

## -ఎన్నికల ఖర్చుల నమోదు నోడల్ అధికారి, డి.సి.ఓ శ్రీమాల

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న తనిఖీలలో జప్తు చేసిన సొమ్ము,ముఖ్యమైన ఆభరణాలకు సంబంధించిన ఆధారాలను సమర్పిస్తే వాటిని జిల్లా గ్రీవెన్స్ కమిటీ పరిశీలించి సహేతుకత ప్రకారం జప్తు చేసిన సొమ్ము , విలువైన ఆభరణాలను విడుదల చేయడం జరుగుతుందని ఎన్నికల ఖర్చుల నమోదు నోడల్ అధికారి, డి.సి.ఓ - శ్రీమాల తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ఇప్పటి వరకు కోటి 44 లక్షల 84 వేల 482 రూపాయలను జప్తు చేసి, వీటిలో కోటి 34 లక్షల 30 వేల 102 రూపాయలను విడుదల చేశామని అన్నారు. మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 6 లక్షల 81 వేల 830 రూపాయలు, చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 5 లక్షల 49 వేల 200 రూపాయలు, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 48 లక్షల 56 వేల 722 , మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 15 లక్షల 17 వేల 930 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించిన గ్రీవెన్స్ కమిటీ పూర్తి స్థాయిలో నగదును విడుదల చేయడం జరిగిందని అన్నారు. రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 21 లక్షల 90 వేల 90 రూపాయలు సీజ్ చేయగా ఆధారాలను పరిశీలించి 19 లక్షల 61 వేల 710 రూపాయలను, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 17 లక్షల 5 వేల 500 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించి 10 లక్షల 5 వేల 500 రూపాయలను, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 29 లక్షల 83 వేల 210 రూపాయలు నగదు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించి 28 లక్షల 57 వేల 210 రూపాయలను విడుదల చేశామని అన్నారు. ప్రస్తుతం పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలో ఇప్పటివరకు ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న తనిఖీలలో భాగంగా సీజ్ చేసిన నగదు కోటి 44 లక్షల 84 వేల 482 రూపాయలలో సరైన ఆధారాలు పరిశీలించి గ్రీవెన్స్ కమిటీ కోటి 34 లక్షల 30 వేల 102 రూపాయలను విడుదల చేసినట్లు, సరైన ఆధారాలు సమర్పించని కారణంగా 10 లక్షల 54 వేల 380 రూపాయలు విడుదల చేయలేదని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన తనిఖీలలో జప్తు చేసిన సొమ్ము , అభరణాలపై ప్రతి రోజు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా సహకార అధికారి కార్యాలయంలో రివ్యూ నిర్వహించడం జరుగుతుందని, గ్రీవెన్స్ కమిటీ ప్రతిరోజు సమావేశం నిర్వహించి, ఆధారాలను పరిశీలించి జప్తు చేసిన నగదు, ఆభరణాలను విడుదల చేయడం జరుగుతుందని, తమ సొమ్ము తనిఖీల సమయంలో జప్తుకు గురైతే ఆందోళన చెందకుండా వాటికి సంబంధించిన ఆధారాలను జిల్లా గ్రీవెన్స్ కమిటీకి సమర్పిస్తే నగదును వెంటనే విడుదల చేయడం జరుగుతుందని డి.సి.ఓ. శ్రీమాల తెలిపారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిఆరెస్ నాయకులు

**సూర్య చొప్పదండి**



భూపాలపట్నం గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో పలువురు బిఆరెస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. బిఆరెస్ గ్రామశాఖ అధ్య క్షులు పాకాల నారాయణ గౌడ్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచర్ల జయంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భైరగోని ఆనంద్ గౌడ్,బిఆరెస్ యూత్ అధ్యక్షులు మాచర్ల ఎల్లయ్య,రైతు సమన్వయ సమితి మండల నాయకులు బత్తిని ప్రభాకర్, మడిపల్లి బాబు, మెండే శేఖర్, మునిగాల అంజయ్య గౌడ్,మాచర్ల అజయ్, మాచర్ల రవి,మాచర్ల శ్రీపాల్, చేపూరి మల్లేష్, మెండే రమేష్,కొమ్ము శేఖర్, పొలం నర్సయ్య,మడిపల్లి శ్రీనివాస్ తదితరులు కాంగ్రెస్‌లో చేరగా ఎమ్మెల్యే వారికీ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారికీ కాంగ్రెస్ నాయకులు మునిగాల చందు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ మునిగాల సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పలువురు బిజెపి నాయకులు కాంగ్రెస్‌లో చేరిక

**సూర్య హుజురాబాద్**



హుజురాబాద్ మండలం కందుగుల గ్రామానికి చెందిన బిజెపి నాయకులు మాజీ సర్పంచ్ ఎండి నూరుల్లా బిజెపికి రాజీనామా చేసి బుధవారం కాంగ్రెస్ పార్టీలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు. ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు. వారికి పార్టీ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల మైనార్టీ బిజెపి మోర్చా అధ్యక్షులు మాదం సమ్మయ్య, మాజీ వార్డ్ సభ్యులు వీరబోయిన రవీందర్, ఎండి. సర్వర్, ఎండి. షహీద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొల్లూరు కిరణ్, తాళ్లపల్లి రమేష్, మాజీ సర్పంచ్ కంకణాల జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నగరంలోని 54 డివిజన్ కశ్మీర్ గడ్డ రైతు బజార్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిజాల రాజేందర్ రావుని గెలిపించాలని క్యాంపెనింగ్ నిర్వహించడం జరిగింది. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధి గురించి గ్యారెంటీ స్కీముల గురించి వివరించడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ తాజుద్దీన్, ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఖలీమ్ ఉద్దీన్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ కరీం, నగర ఉపాధ్యక్షులు రాజీ, నాయకులు పాల్గొన్నారు.

## స్వరూప రాణికి జంతు శాస్త్రంలో డాక్టరేట్

**సూర్య హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణానికి చెందిన వకుళాభరణం స్వరూప రాణి కి కాకతీయ యూనివర్సిటీ జంతు శాస్త్రంలో డాక్టరేట్ పట్టాను ప్రధానం చేసింది. స్వరూప రాణి జంతు శాస్త్ర విభాగంలో " హైడ్రో బయాలాజికల్ స్టడీస్, సర్వే ఆఫ్ ఏ విధానా అండ్ ఇక్తియోఫ్గానా ఆఫ్ లోయర్ మానేర్ డామ్, కరీంనగర్ డిస్ట్రిక్ట్, తెలంగాణ స్టేట్" అనే అంశంపై పరిశోధన చేసి కాకతీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ టి. రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో వ్యాసాన్ని సమర్పించింది. ఆమె సమర్పించిన పరిశోధత్మకమైన వ్యాసాన్ని విశ్వవిద్యాలయం ఆమోదించడంతో ఏప్రిల్ 25 న డాక్టరేట్ (పి.హెచ్.డి) అవార్డు ప్రధానం చేశారు. స్వరూప రాణి డాక్టరేట్ అవార్డు అందుకున్న సందర్భంగా పలువురు విద్యాభిమానులు, కుటుంబ సభ్యులు, కళాశాల అధ్యాపకులు అభినందనలు తెలిపారు. విద్యారంగంలో తన ప్రగతికి, ఉన్నతికి సహాయపడిన అందరికీ కృతజ్ఞతలని డాక్టరేట్ పొందిన స్వరూప రాణి తెలిపారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**సూర్య చొప్పదండి**



గతంలో ఎన్నడూ లేనంతగా ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్త గా ఉండాలని, అవసరం అయితేనే బయటకు వెళ్లాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచించారు. మండలంలోని రాగంపేట గ్రామంలో రైతు ఐతరవేణి రాజేశం మంగళవారం వడదెబ్బ తగిలి మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అలాగే ఆర్నకొండ గ్రామానికి చెందిన బీడి కార్మికురాలు భోగ లత మృతి చెందడంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ శ్రేణులతో పాటు మండల, జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాత్మనగర్‌లో బీఆర్ఎస్ గడప గడపకు ప్రచారం

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామంలో బుధవారం రోజున బిఆర్ఎస్ పార్టీ నాయకులు గడప గడప కు తిరుగుతు బోయినపల్లి వినోద్ కుమార్ ను అత్య అధిక మెజారిటీ తొ గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ అక్బర్, మహాత్మనగర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ మడుపు శ్రీనివాస్ రెడ్డి,బి ఆర్ స్ గ్రామ శాఖ అధ్యక్షులు అదిచర్ల సత్యనారాయణ,మాజీ వార్డు సభ్యులు ఎర్రం సాగర్,గూడ తిరుపతి, ఎడ్ల వెంకట్ రెడ్డి,బి ఆర్ స్ నాయకులు జక్కని రవీందర్,గంగారాజాం, గుంటుకు శ్రవణ్, అశోక్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో మేడే వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పురపాలక సంఘ పారిశుద్ధ్య కార్మికుల సంఘం,సిఐటియు ఆధ్వర్యంలో మేడే ప్రపంచ కార్మికుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పురపాలక సంఘం అధ్యక్షురాలు జిందం కళ చక్రపాణి హాజరైనారు. వారు మాట్లాడుతూ మేడే సందర్భంగా కార్మికులందరికీ ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సిరిసిల్ల పురపాలక సంఘంఅభివృద్ధిలో పరిశుభ్రత,ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పురపాలక సంఘ కార్మికుల పాత్ర చాలా కీలకమైనదని అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం కోసం పారిశుద్ధ్య కార్మికులు వారి ఆరోగ్యాన్ని పణంగా పెట్టి విది నిర్వహణలో భాగంగా పట్టణ పరిశుభ్రత కోసం వెలకట్టలేనిదని, పారిశుధ్య కార్మికుల పట్ల అందరూ గౌరవంగా నడుచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. మున్సిపల్ పాలకవర్గం తరపున పారిశుద్ధ్య కార్మికులందరికీ మేడే దినోత్సవం సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం పారిశుధ్య కార్మిక నాయకులు దేవయ్యతో పతాకా విష్కరణ చేయించి ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిఐటియు నాయకులు ముసం రమేష్, కొడం రమణ,పారిశుద్ధ్య కార్మికుల సంఘం నాయకులు,పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు

**సూర్య సుల్తానాబాద్**



అంతర్జాతీయ 138వ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ లో కార్మిక జెండాను ఎగురవేసి మే డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం సీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ నాయకులు అబ్దుల్ సలీమ్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధనకై 1886లో ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు అలుపెరుగని పోరాటం చేసి పెద్ద ఎత్తున ఉద్యమించారని అన్నారు. కార్మిక సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ యార్డు హమాలీ సంఘం నాయకులు సౌతాకారి రాజు, కుర్మ శ్రీనివాస్, మరియమ్మ, రాములు, శేఖర్, లక్ష్మణ్, మార్కెట్ కమిటీ సెక్యూరిటీ గార్డ్ యూనియన్ నాయకులు అమిరిశెట్టి తిరుపతి, జూపాక కుమార స్వామి, షరీఫుద్దీన్, రాదండి శ్రీనివాస్ తో పాటు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## చికాగో అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమిద్దాం

### -సిఐటియు జిల్లా అధ్యక్షుడు రవి యాదవ్

**సూర్య వీణవంక**



ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని వీణవంక మండలంలోని గ్రామ గ్రామాన మే డే వేడుకలు సిఐటియు, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కార్మికులు, ఉద్యోగులు ఎర్ర జెండాలను ఎగురవేశారు. కాగా మండలంలోని ఎలబాక గ్రామంలో సిఐటియు హమాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు పిల్లి రవి యాదవ్ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ కార్మికులు తమ హక్కుల సాధన కోసం అమెరికాలోని చికాగో నగరంలో జరిపిన ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. నేడు బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామకమిటీ పెద్దలు బండి ఐలయ్య, ఎలవేణి కుమార్, పోల్ సమ్మయ్య, ఎల్లయ్య, బల్ల రవి, పోల్ బాలయ్య, నర్సయ్య, హమాలి కార్మికులు 50 మంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం

**సూర్య మల్యాల**



కరీంనగర్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కు మద్దతుగా బుధవారం బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ మండల కేంద్రంలో ఇంటింటికి తిరుగుతూ వినోద్ కుమార్ చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ కారు గుర్తుపై ఓటేసి బిఆర్ఎస్ అభ్యర్థి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పూడూరు చందుసంఘ సత్యం రంజిత్ తదితరులు పాల్గొన్నారు

# ఈసీ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన ఉండాలి

**- ప్రిసైడింగ్,సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలకు తర్ఫీదులో కలెక్టర్ : అనురాగ్ జయంతి**

**సూర్య, వేములవాడ**

లోక్ సభ ఎన్నికల పోలింగ్ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల కమీషన్(ఈసీ) మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి అన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాల్లో నిర్వర్తించాల్సిన బాధ్యతలపై ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలకు వేములవాడ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణా కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.పోలింగ్ డే రోజు ప్రిసైడింగ్ ,సహాయ ప్రిసైడింగ్ అధికారులు చేయాల్సిన విధులపై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన నియమ, నిబంధనల పై ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు అవగాహన కలిగి ఉంటే నమ్మకం తో పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించవచ్చని పేర్కొన్నారు. హ్యాండ్ బుక్ ఫర్



ప్రిసైడింగ్ ఆఫీసర్స్ బుక్ లోని అన్ని నిబంధనలను జాగ్రత్తగా చదవాలని సూచించారు.ఎన్నికల సమయంలో పాటించాల్సిన విధులపై ఎన్నికల కమిషన్ అందించే పుస్తకాలను సంపూర్ణంగా చదవాలని, ముఖ్యమైన సెక్షన్, నిబంధనలు హైలైట్ చేసుకోవాలని, మనం నిబంధనల ప్రకారం ప్రవర్తిస్తే ఎలాంటి ఇబ్బందులు ఎదురుకావని స్పష్టం చేశారు. పోలింగ్ జరిగే సమయంలో పోలింగ్ కేంద్రాల్లో పాటించాల్సిన నిబంధనలు, కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్ మధ్యలో కనెక్షన్, ఓటింగ్ కంపార్ట్మెంట్ రూపొందించడం, ఓటరు గోప్యంగా తన ఓటు హక్కు వినియోగించేందుకు అవకాశం కల్పించడం వంటి ఏర్పాట్లపై ప్రెసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు తీసుకోవాల్సిన చర్యలు, వారికి ఉన్న హక్కులు, బాధ్యత లను సంపూర్ణంగా తెలుసుకొని ప్రతి పోలింగ్ అధికారికి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.గత ఎన్నికల సమయంలో ఎదురైన సమస్యలు, అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అవి పునరావృతం కాకుండా వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై చర్చించాలని పేర్కొన్నారు.మాక్ పోలింగ్ కు ఏజెంట్ లు రాకపోతే అనుసరించాల్సిన విధానం, మాక్ పోల్ నిర్వహణ, పోలింగ్ పూర్తి అయిన తర్వాత చేయాల్సిన పనులపై వివరించారు.పోలింగ్ రోజు ఏమైనా సందేహాలు ఉన్న, సమస్యలు ఎదురైనా సెక్టార్ అధికారులకు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు.కాగా ఈ శిక్షణ కార్యక్రమాలు నేడు (గురువారం) కూడా కొనసాగనున్నాయి. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఆర్ఓలు పూజారి గౌతమి, రాజేశ్వర్, సిరిసిల్ల ఆర్డీఓ రమేష్, సీపీఓ పిబి శ్రీనివాస చారి, తహసీల్దార్లు షరీఫ్ మొహినోద్దీన్ మహేష్ కుమార్, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ రేణుక ఎల్లమ్మ సిద్ధగోములో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్

**సూర్య బోయినపల్లి.**

బోయినపల్లి మండలం వరదవెల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి సిద్దోగం మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొనుకటి లచ్చిరెడ్డి,మాజీ ఎంపీపీలు సత్తినేని భాగ్యలత-మాధవ్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, స్థానిక ఎంపిటిసి ఈడుగు రాజేశ్వరి-స్వామి, బిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు నాగుల వసంత-శ్రీనివాస్, మల్లారెడ్డి-పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా కుసుమాలకు ఘన సత్కారం

**- 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులకు బీఆర్ఎస్వీ అధ్వర్యంలో సన్మానం**

**సూర్య,వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలోని వాగ్దేవి హైస్కూల్ విద్యార్థులు 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో కె.సహస్రాంజలి,జె నాగశ్రీ ,ఏ తేజశ్రీ 10/10 శాతం ఉత్తీర్ణత సాదించినందుకు బీఆర్ఎస్వీ వేములవాడ నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్ విద్యార్థులను శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ ముందుగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి, పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణతకు కృషి చేసిన ఉపాధ్యాయులకు విద్యాసంస్థ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు తలితండ్రులు కన్న కలలను సాకారం చేయాలని విద్యార్థులకు బీఆర్ఎస్వీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు తుమ్మల దిలీప్,మంతె సందీప్,ఎం.డి పర్వేజ్, రాకేష్, పాఠశాల ప్రిన్సిపాల్ పర్శారం, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# అభివృద్ధి చేస్తాడు ప్రజాసేవకుడిలా పని చేస్తారు

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్లపల్లి మండలంలోని చీర్లవంచ గ్రామంలో నిర్వహించిన కార్నర్ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బోయిన పల్లి వినోద్ కుమార్ సతీమణి బోయినపల్లి మాధవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా బోయినపల్లి మాధవి మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఓటమి చెందిన కూడా బోయినపల్లి వినోద్ కుమార్ కరీంనగర్ లో ఉంటూ నిత్యం ప్రజల్లో ఉన్నారని,కానీ బండి సంజయ్ ఎంపీగా గెలిచి హైదరాబాద్ కు పరిమిత మయ్యారని పేర్కొన్నారు.ఐదేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ పరిదీలో బండి సంజయ్ ఐదు కొత్తల పని చేయలేదని...ఎన్నికలు వస్తేనే బండి సంజయ్ కి ప్రజలు గుర్తుకు వస్తారని అన్నారు.బండి సంజయ్ ఐదేళ్ల కాలంలో ఒక్క గుడి తేలేదు,ఒక్క బడికి నిధులు తేలేదని పేర్కొన్నారు.ఎప్పుడు ప్రజల మనోభావాలతో బండి సంజయ్ రాజకీయం చేస్తారని అన్నారు.బోయినపల్లి వినోద్ కుమార్ 2014నుంచి 2019 వరకు ఎంపీగా ఉన్న సమయంలోనే కరీంనగర్-మనోహరబాద్ రైల్వేలైన్ తెచ్చారని...కరీంనగర్ కు వెయ్యి కోట్లతో స్మార్ట్ సిటీ తీసుకొచ్చారని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లోనే ఆరాగ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు అరగ్యారెంటీ కూడా అమలు చేయలేదన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు బాగా ఆలోచించి విద్యావంతుడు.. అభివృద్ధి చేసే నాయకుడైన బోయినపల్లి వినోద్ కుమార్ ఓటు వేసి గెలిపించాలన్నారు. అనంతరం లక్ష్మీపూర్ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పడిగెల మానసరాజు, మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమ,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజబీంకర్ రాజన్న, ఏఎంసీ మాజీ చైర్మన్ సరస్వతి, ఆకారపు అనిత, కోడి అంతయ్య, జక్కుల నాగరాజు, మాజీ సర్పంచ్ లు మహేష్, జవహర్ రెడ్డి, జక్కుల రవిందర్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొండల్ రావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, బ్రహ్మం, ఆనంతరెడ్డి, రాజిరెడ్డి, బాలకృష్ణ, అనీల్, కమలాకర్ రావు, రాజు, శ్రీకాంత్, స్వామి, సంపత్, బండ రాజు ,అనీల్, మధు, బాబు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థిని ప్రతిభ అభినందనీయం..

**- డిఈ ఓ రమేష్ కుమార్..**

**సూర్య బోయినపల్లి**



రాష్ట్ర ప్రభుత్వం మంగళ వారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో బోయిన పల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థిని ఎస్ రమ్య 9. 8 జి పి ఏ సాధించగ బుధ వారం అభినందించిన డిఈ ఓ రమేష్ కుమార్. పదవ తరగతి ఫలితాల్లో మంచి ప్రతిభ కనబరిచినందుకు ఉపాధ్యాయుల, విద్యార్థుల కృషి ఫలితమేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జి ఈ సి ఓ పద్మజ ,స్పెషల్ ఆఫీసర్ పద్మ తదితరులు ఉన్నారు.

# శాంతియుత ఎన్నికల నిర్వహణకు బాధ్యతతో పని చేయాలి

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ - లోక్ సభ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

లోక్ సభ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహిం చేందుకు అధికారులందరూ బాధ్యతగా పనిచేయా లని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశిం చారు. గత ఎన్నికల్లో జరిగిన లోతు పాటులు పునం ావృతం కాకుండా క్షేత్రస్థాయిలో చేపట్టవలసిన భద్రత ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎస్పీ బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట ్లాడుతూ లోక్ సభ ఎన్నికలను పకద్భుద్బందీగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలన్నారు. ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణతో పని చేయాలని, ఎన్నికలలో ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవ ాలన్నారు. జిల్లాలో పరిధిలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులతో పాటుగా విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. డైనమిక్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి ముమ్మర తనిఖీలు చేపట్టాలని, అక్రమంగా తరలిస్తున్న డబ్బు, మద్యంకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఎన్నికల విధులకు సంబంధించిన



నిర్దిష్టమైన సూచనలను తమ కింది స్థాయి సిబ్బందికి అందించాలని అధికారులను కోరారు. క్షేత్రస్థా యిలో విధులు నిర్వర్తించే సిబ్బందికి కూడా ఎన్నికల నిబంధనల మీద అవగాహనను కల్పించడానికి సిబ్బందితో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని ఆదేశించారు.

అధికారులు, సిబ్బంది గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా పకడ్బందీ భద్రత చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది తరచు పోలింగ్ కేంద్రాలకు సందర్శిస్తూ పోలింగ్ కేంద్రాల వద్ద క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాల ని, ఎన్నికల విధులకు ఆటంకం కలిగించేలా ప్రవర్తించే వ్యక్తుల మీద నిఘా వేసి ఉంచాలని సూచించారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఓటర్లను ప్రలోభపరిచేలా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తూ, ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. అక్రమ నగదు, మద్యం,ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. లోక్ సభ ఎన్నికల సందం ర్భంగా సోషల్ మీడియా పై దృష్టి సారించాలని, విద్వేషాలు రెచ్చగొట్టేలా, ప్రజలను తప్పుదోవ పట్టించేలా వచ్చే ప్రకటనలు,ఫొటోలు షేర్ చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికా రులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు చంద్రశ ేఖర్ రెడ్డి, నాగేంద్రాచారి, మురళి కృష్ణ, సర్వర్ , సి.ఐ లు రఘుపతి, సదన్ కుమార్, శ్రీనివాస్, వీరప్రతాప్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, అనిల్ కుమార్, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, మాధుకర్, ఆర్.ఐ లు యాదగిరి, మధుకర్, రమేష్, ఎస్.ఐ లు ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో కార్మికుల పాత్ర మరువలేనిది

**- ఎమ్మెల్యే గంగుల, మాజీ ఎంపీ వినోద్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ ఉద్యమంలో కార్మికుల పాత్ర మరువలేనిదని కరీంనగర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. బుధవారం కార్మిక దినోత్సవం సందర్భంగా నగరంలో మున్సిపల్ కార్యాలయం ముందు , బస్టాండ్ ఎదురుగా ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద, వ్యవసాయ మార్కెట్ కవద్ద... బిఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి బి వినోద్ కుమార్, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు తో కలిసి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ జెండాను ఆవిష్కరించారు.. కార్మికులకు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ కార్మిక దినోత్సవం అని..బిఆర్ఎస్ పార్టీ కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందని.. వారి హక్కుల కోసం ఎల్లవేళలా పోరాటం చేసి వారికి అండగా ఉంటుందని అన్నారు... తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమ సమయంలో కార్మికులు బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలిచారని అన్నారు. మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ.. కార్మికులంతా ఐక్యంగా ఉండి పోరాటం చేస్తేనేతమ హక్కుల కాపాడుకోవచ్చని అన్నారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కంసాల శ్రీనివాస్ , ఎడ్ల అశోక్ గంట శ్రీనివాస్ బి ఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి,, ఆకుల మల్లేశం,, ముత్యాల కృష్ణ యాదవ్ , హమాలీ సంఘం నాయకుడు రమేష్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.






# అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చేందుకు బిజెపి కుట్ర

**- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ - సిరిసిల్లలో మేడే ఉత్సవాల్లో పాల్గొని పతాకావిష్కరణ చేసిన మంత్రి**

**- దేశంలో రిజర్వేషన్లు తొలగించేందుకు మోడీ కుట్ర - ఎన్నికల కోడ్ ముగియగానే సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై దృష్టి**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



దేశంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చేందుకు నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి కుట్ర చేస్తోందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని పలు కూడళ్లలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,పార్లమెంటు అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డిలతో కలిసి పట్టణంలోని కార్మిక వాడల్లో పాదయాత్ర నిర్వహించారు. అనంతరం స్థానిక నేతన్న చౌక్ వద్ద జరిగిన కార్నర్ మీటింగ్ తో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. రెండు దశల పార్లమెంట్ ఎన్నికలు పూర్తయిన తరుణంలో ప్రధాని నరేంద్ర మోడీ లో అసహనం పెరిగిపోతుందన్నారు. ఎన్నికలు జరిగిన ఉత్తర,దక్షిణ భారతదేశంలోని ప్రాంతాలలో మోడీ గ్రాఫ్ పడిపోయి ందని వెల్లడించారు. అబ్ కీ బార్ చార్సౌ అంటూ 400 సీట్లు కావాలని మోడీ అడుగు తున్నారని, ఒకవేళ 400 సీట్లు గనుక బిజెపికి వస్తే రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చివేస్తారని విమర్శించారు. రిజర్వేషన్లను తీసివేయడం ద్వారా బడుగు బలహీన వర్గాలకు అన్యాయం చేసి ఒక నియంతలా దేశాన్ని పాలించేందుకు బిజెపి కుట్ర చేస్తుందని ఆరోపించారు. బిజెపి వస్తే ఇక ముందు రిజర్వేషన్లు ఉండవని హెచ్చరించారు. దేశ సంపదనంతా అంబానీ,ఆదానీలకు దోచిపెడుతూ ప్రధాని నరేంద్ర మోడీ కార్పొరేట్ల కొమ్ముకాస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి టాక్స్ వసూలు చేస్తున్నారని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అర్బన్ నక్సల్స్ పెరుగుతారని నరేంద్ర మోడీ తన స్థాయికి తగని వ్యాఖ్యలు చేస్తూ ప్రధాని పదవికి కలంకం తెస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామన్న పొన్నం ప్రభాకర్,కాంగ్రెస్ పథకాలు కొనసాగాలంటే పార్లమెంట్ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్రావును గెలిపించాలని కోరారు. ఎన్నికల కోడ్ ముగియగానే సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై దృష్టి సారిస్తామని, కార్మికులకు,ఆసాములకు ఆర్థిక భరోసానిచ్చే విధంగా పథకాలు రూపొందిస్తామని ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలో త్యాగాలకు మారుపేరుగా నిలిచిన ఇందిరాగాంధీ,రాజీవ్ గాంధీ ల కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరచాలని ప్రజలను కోరారు. దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు.

**-ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలి**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల మూడున సిరిసిల్ల పట్టణంలో జరిగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు, ప్రజలకు పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాలకు జరిగే బహిరంగ సభలో వేలాదిగా కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర నాయకులు సంగీతం శ్రీనివాస్, గడ్డం నరసయ్య, పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్,జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత, పట్టణ అధ్యక్షురాలు వేలుమూల స్వరూప,పార్టీ నాయకులు వైద్య శివప్రసాద్,మ్యాన ప్రసాద్,యెల్లె లక్ష్మీనారాయణ, కోడం అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎర్రజెండాతోనే కార్మికుల హక్కులు కాపాడబడుతాయి

**- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రపంచవ్యాప్తంగా కార్మికుల హక్కులు,చట్టాలను కాపాడేది ఒక్క ఎర్ర జెండాయేనని, భారత దేశంలో కార్మిక చట్టాలను మార్చే కుట్ర చేస్తున్న బిజెపి పరిపాలనను మార్చాల్సిన సమయం ఆసన్నమైందని,అందుకు యావత్ కార్మిక లోకం సిద్ధం కావాలని కార్మికులకు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. 138వ మే డే కార్యక్రమాన్ని పురస్కరించుకొని తీగలగుట్టపల్లి రైల్వే గేటు వద్ద రైల్వే హమాలీ కార్మిక సంఘం ఏఐటియుసి వారు ఏర్పాటు చేసిన ఏఐటియుసి జెండాను చాడ వెంకటరెడ్డి ఎగురవేశారు. మేడే ఉత్సవాల్లో పాల్గొనేందుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ బిజెపి రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగం లోని అనేక చట్టాలను మార్చాలని తీవ్ర ప్రయత్నం చేస్తుందని ప్రధానంగా 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా విభజించి కార్మికులకు వారి హక్కులకు భంగం కలిగిస్తుందని వాటన్నిటినీ కాపాడుకోవడం కోసం రానున్న రోజుల్లో కార్మికులంతా ఏకమై బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని కార్మిక లోకానికి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్,సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ కసిరెడ్డి మణికంఠ రెడ్డి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు బూడిద సదాశివ రైల్వే గూడ్స్ ట్రాన్స్పోర్ట్ హమాలీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కాశెట్టి లక్ష్మయ్య,కార్యదర్శి గాండ్ల రమేష్,ఉపాధ్యక్షులు దాసరి ప్రభాకర్,డైరెక్టర్స్ గండు మహేందర్, అయితం రఘుపతి,జెట్టి రాజు,బొద్దు శంకరయ్య,గాండ్ల రవీందర్,రాజు,కశెట్టి శ్రీనివాస్, తంగాళ్లపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి... బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ను బద్నాం చేస్తే ఊరుకోం

**- రిజర్వేషన్ల రద్దు నాటకం కాంగ్రెస్ కుట్రలో భాగమే - ఎన్ని డ్రామాలాడినా విజయం బీజేపీదే**

**- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



"తెలంగాణలో ఏ సర్వే చూసినా బీజేపీ గెలుస్తుందని తేల్చడంతో రేవంత్ రెడ్డికి భయం పట్టుకుంది. సీఎం సీటు పోతుందనే భయంతో ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నరు. బీజేపీని, ఆర్ఎస్ఎస్ ను హేళన చేసేలా మాట్లాడు తున్నడు. ఇకపై మా పార్టీని, ఆర్ఎస్ఎస్ ను బదనాం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు. లీగల్ చర్యలకు వెనుకాడబోమని రేవంత్ రెడ్డిని హెచ్చరిస్తున్నాం"అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ వార్నింగ్ ఇచ్చారు. "రిజర్వేషన్ల రద్దు కోసమే 2000 సంవత్సరంలో జస్టిస్ వెంకటాచలయ్య కమిషన్ ను బీజేపీ ప్రభుత్వం నియమించిందని, ఆయనిచ్చిన రిపోర్టును కూడా తొక్కిపెట్టారని చెబుతున్న రేవంత్ రెడ్డిని నేనడుగుతున్నా 2004 నుండి 2014 వరకు కేంద్రంలో అధికారంలో ఉన్నది కాంగ్రెస్సే కదా.. మరి ఆ రిపోర్టును ఎందుకు బయటపెట్టలేదు? గాడిద పళ్లు తోము కుంటూ కూర్చున్నారా?" అని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ లోని కమాన్ చౌరస్తా వద్ద క జరిగిన రోడ్ షోకు వేలాది మంది తరలివచ్చారు. ఈ రోడ్ షోలో కేంద్ర మంత్రి మురుగన్ తోపాటు బండి సంజయ్ పాల్గొని మాట్లాడుతూ తమిళనాడులో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసి పార్టీని విస్తరించిన నాయకుడు మురుగన్. ఆయన సేవలను గుర్తించి ఎంపీ కాకపోయినా దళితుడైన మురగన్ సేవలను గుర్తించి నేరుగా కేంద్ర మంత్రిని చేసిన ఘనత మోదీదే. అలాంటి నాయకుడు కరీంనగర్ కు రావడం చాలా సంతోషంగా ఉంది.కాంగ్రెస్ కు రాముడంటే గజగజ వణుకుతోంది. రాక్షసులు, సైతాన్లు మాత్రమే దేవుడిని చూస్తే వణికి పోతారు. కరీంనగర్ లో దేవుడిని కొలిచే ప్రతి ఒక్కరూ, ప్రతి ఓటర్ ఈనెల 13న జరిగే పోలింగ్ లో ఓటేయాలని కోరుతున్నానని అన్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు డిపాజిట్లు రావు. రెండో స్థానం కోసమే పోటీ పడుతున్నరు. కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నడైనా మీకు కన్పించారా? కష్టాల్లో ఉంటే కనీసం పరామర్శించారా? అలాంటి వ్యక్తికి ఎందుకు ఓటేయాలి?బీఆర్ఎస్ అభ్యర్థి నాన్ లోకల్. 10 ఏళ్లు అధికారంలో ఉన్నా కరీంనగర్ ప్రజలకు చేసిందేమీ లేదు. కేసీఆర్ కుటుంబానికి దోచిపెట్టడం, దాచుకోవడం తప్ప ఆయన సాధించేదేమిటి? మాట్లాడితే లేఖ లు రాశాననడం తప్ప చేసిన పోరాటం తప్ప ఇంకోటైనా ఉందా? ఇక్కడున్న మంత్రి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నడు. నన్ను వెధవ అంటూ తిడుతు న్నడు..ఆయన విచక్షణకే వదిలేస్తున్నా.. నేను కరీంనగర్ అభివృద్ధి కోసం రూ.12 వేల కోట్లకుపైగా నిధులు తెచ్చిన. ప్రజల పక్షాన పోరాడిన. కష్టాల్లో ఉన్న అన్ని వర్గాలకు అండగా నిలిచిన. మరి కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఏం చేశారు? కరీంనగర్ స్మాట్ సిటీ కోసం కేంద్రం నిధులొస్తే మూడేళ్లపాటు కేసీ ఆర్ దొబ్బిపోతే ఎందుకు ప్రశ్నించలేదు? నేను అధికా రులను నిలదీసి హెచ్చ రిస్తే తప్ప నిధులు జమ చేయలేదు.. కరీంనగర్ ఆర్వోబీ నిర్మాణానికి నిధు లివ్వకుండా కేసీఆర్ సతాయిస్తే.. కేంద్రాన్ని ఒప్పించి రూ.154 కోట్ల నిధులు తీసుకొచ్చినని అన్నారు. దేశమంతా కరీంనగర్ లో బండి సంజయ్ ఎంత మెజారిటీతో గెలిపిస్తారనే చర్చ జరుగుతోంది. మీరు ఓటేస్తే నేను ఎంపీగా మోదీకి ఓటేసి ప్రధానిగా ఎన్నుకునే అవకాశం కల్పించండి. మోదీతోనే దేశ రక్షణ సాధ్యం. ఈ విషయాన్ని ఏ జవాన్ ను అడిగినా చెబుతారు.. మన దేశంపై బాంబు వేయాలనే ఆలోచన వస్తేనే టెర్రరిస్టులను కాల్చి చంపుతారనే భయాన్ని కలిగించిన ఘనత మోదీదే. బీజేపీ ప్రభుత్వం లేకపోతే దేశం కుక్కలు చింపిన విస్తరిలా మారే ప్రమాదముందని అన్నారు.

# విద్యార్థుల్లో క్రీడలతోనే మానసిక ఉల్లాసం.

## -పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు ప్రారంభించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

## -నెల రోజుల పాటుగా కొనసాగనున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కలిగించడంలో క్రీడలు ముఖ్యపాత్ర పోషిస్తాయని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. బుధవారం సిరిసిల్ల పట్టణంలోని కాలేజీ గ్రౌండ్లో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వేసవి శిక్షణ శిబిరాలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువతను క్రీడల వైపు ప్రోత్సాహించేందుకు,చేడు మార్గాల వైపు దారిమల్లకుండా ఉంచేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల, వేములవాడ, ఎల్లారెడ్డిపేట్, కొనరావుపేట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నెల రోజుల పాటుగా ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.



క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఒత్తిడి దూరం అవుతుందన్నారు. నిజ జీవితంలో సమిష్టి కృషి తోనే విజయాలను సులువుగా చేరుకోగలమనే దానికి క్రీడలు మంచి ఉదాహరణ అన్న ఎస్పి, ప్రతి వ్యక్తి తమ జీవితంలో ఆట పాటలను భాగం చేసుకోవాలన్నారు. క్రీడాకారులు ప్రతి ఒక్కరు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని,అదే స్ఫూర్తిని నిజ జీవితంలో అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పటు చేసిన ఉచిత వేసవి శిక్షణ శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నెల రోజులపాటు కొనసాగనున్న ఈ వేసవి శిక్షణ శిబిరాలలో విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్, అర్చరీ, యోగ, క్రికెట్, కరేటే, మార్షల్ ఆర్ట్స్ మొదలగు క్రీడలతో పాటు పోలీస్ శాఖకు సంబంధించిన శిక్షణ పై,పోలీస్ శాఖలో అమలుపరుస్తున్న అంశాలపై అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు రఘుపతి, సదన్ కుమార్, ట్రాఫిక్ ఎస్.ఐ రమేష్ ,వివిధ క్రీడల కోచ్ లు పాల్గొన్నారు.

## పోపా ఆధ్వర్యంలో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు.

**సూర్య సిరిసిల్ల టౌన్**



పద్మశాలి ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో 8వ తరగతి నుండి ఇంటర్మీడియట్ విద్యార్థు లకు ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు మీ ఐదవ తేదీ ఆదివారం నుండి నిర్వహిస్తున్నట్లు పోపా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల పున్న%శీ% చందర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్పోకెన్ ఇంగ్లిష్ క్లాసుల నిర్వహణ కోసం మహర్షి విద్యాలయంలో విషయ బోధకులచే కార్యశాల ఏర్పాటు చేస్తున్నట్లు అన్నారు.విద్యార్థుల్లో ఆంగ్ల భాష పట్ల ఉన్న వ్యాకులతను తొలగించడానికి, బాషా నైపుణ్యాలను పెంపొందించడం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అన్నారు.స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులు నెల రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.సమాజంలోని అన్ని సామాజిక వర్గాలకు చెందిన విద్యార్థుల కోసం స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.10 మంది ఇంగ్లిష్ విషయ నిపుణులతో ఆంగ్ల విద్య బోదిస్తున్నట్లు పేర్కొన్నారు.కోర్సు డైరెక్టర్స్ గా ప్రముఖ ఆంగ్ల భాష బోధకులు బూర శ్రీనివాస్,చేరాల తిరుపతి లను నియమించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోపా సభ్యులు గాజుల ప్రతాప్,మచ్చ ఆనందం,బూర శ్రీని వాస్, చేరాల తిరుపతి,కోక్కుల శ్రీనివాస్,నాగుల శ్రీనివాస్,బైరి రవీందర్, జయ రాం, ఆడేపు వేణు, యం.వెంకటేశం,యం.మహేష్,కె.దత్తు లు పాల్గొన్నారు.

## అన్నార్థుల సేవలో.... అలుపెరుగని అన్నదాన సేవలు

**- గత 1100 రోజులుగా అన్నార్థులకు, పేదలకు కొనసాగుతున్న అన్నదానం**

**- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేముల వాడ పట్టణానికి చెందిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ అధ్వ ర్యంలో దాతల సహకారంతో నిర్విరామంగా గత 1100 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం రాజన్న ఆలయం వద్ద 250 మంది పేదలకు,అన్నార్థులకు అన్నదాన సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ప్రతిరోజూ నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి విరాళాలు అందించే దాతలు ట్రస్టు గూగుల్ పే, ఫోన్ పే నం. 8985588060 కు అందిస్తే వారి కుటుంబ సభ్యుల పేర అన్నదానం చేయడం జరుగుతుందని,బుధవారం అన్నదా తలుగా తమ కుమారుని జన్మదినోత్సవం సందర్భంగా పల్లి అర్చన-ప్రవీణ్ (బండపల్లి వాస్తవ్యులు) దంపతులు,క ూరగాయల శ్రీనివాస్ జ్ఞాపకార్థం మిట్ట సంతోష్,అలగం సాయికృష్ణ, మధు కవిత-మహేష్ దంపతులు, కీ.శే.పోనిశెట్టి మణెమ్మ-నర్సయ్య దంపతుల జ్ఞాపకార్థం కూతుళ్లు,అల్లుళ్లు, శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహలత-వెంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న- సంపత్ దంపతులు,నగుబోతు రవీందర్-జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ- సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు ఉన్నారని ట్రస్టు నిర్వాహకులు తెలిపారు.అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, పొలాస రాజేందర్,చల్లా సత్తయ్య,పసూల శ్రీనివాస్, కళా అశోక్,గొండ ప్రసాద్, గుమ్మడి కుమార్, రిటైర్డ్ డీ.ఎల్.పీ.ఓ.రాగంపేట మల్లిఖార్జున్,పల్లి అర్చన- ప్రవీణ్ కుటుంబ సభ్యులు, గడ్డమీది రాజు గౌడ్ కుటుంబ సభ్యులు,పిట్టల రాజు, ఏలేశ్వరం సాయి నాథ్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్,పాత సంతోష్,నంది సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కోనాయిపల్లి లో ఘనంగా "మేడే" వేడుకలు

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని కోనాయిపల్లి గ్రామంలో బుధవారం రాజన్న సుతారి సంఘం భవన నిర్మాణ కార్మికుల అధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు రాచర్ల దేవయ్య మాట్లాడుతూ కార్మికులందరికీ పని భద్రత కల్పించాలని,కనీస వేతన చట్టం అమలు చేయాలన్నారు. ప్రభుత్వాలు కార్మికుల డిమాండ్లను నెరవేర్చే వరకు కార్మికులంతా ఐక్యంగా ఉండి కార్మికుల హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపైన కార్మికులంతా ఐక్యంగా పోరాటం చేయడమే మేడే అమరవీరులకు మనం ఇచ్చే ఘన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు రాగల్ల మల్లేశం, గంగ రాజు, లింబాద్రిగౌడ్,ఎరెల్లి నరసయ్య, రాచర్ల రాజు,కోటగళ్ల మొండయ్య, నెదురి నరసయ్య, అమర కొండ పరుశరాములు, అనుముల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలోని పేదలందరికీ సంక్షేమ పథకాలు అంది న్యాయం జరుగుతుందని కాల్వ శ్రీరాంపూర్ స్థానిక కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గెలుపు కోసం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో గౌడ కులస్తుల కల్లుమండవ వద్ద అలాగే చెంచుగూడెం నివాసాల్లో ఎమ్మెల్యే విజయరమణరావు సూచన మేరకు కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ చేతి గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు అల్లంల దేవేందర్, మాజీ సర్పంచ్ తులా మనోహర్ రావు, మాజీ ఎంపిటిసిలు పొట్యాల మొండయ్య, బంగారి రమేష్, మత్స్యశాఖ అధ్యక్షులు రానవేన శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి పులి ఇంద్రకరణ్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సొన్నాయిటెంకం శివరామకృష్ణ, యూత్ గ్రామ శాఖ అధ్యక్షులు రానవేన క్రాంతి, మాజీ వార్డు సభ్యులు రానవేన సతీష్ , కారుపాకల రమేష్ ,భాస్కర్, గౌడ కులస్తులు మెట్టు శ్రీశైలం, బొబ్బిలి శ్రీనివాస్, బందెల శ్రీనివాస్, మెరీటం రాజశేఖర్, గడ్డం మల్లయ్య, కారు పాకల రాములు, చిలివేరి రాజయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.



## త్యాగాల సాక్షిగా ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే..

**- జెండా ఆవిష్కరించిన.. సిఐటియు నాయకులు శ్రీధర్..**

**సూర్య బోయినపల్లి**



బోయిన్పల్లి మండల కేంద్రంలో కార్మిక వర్గం ఆధ్వర్యంలో 138వ మే డే జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. 1886 అమెరికాలోని చికా గో నగరం హే, మార్కెట్లో 8 గంటల పని విధానం వెట్టిచాకి విముక్తి, కనీస హక్కుల కోసం కార్మికులు సాగించిన వీరోచిత పోరాటాన్ని సహించలేని పోలీసులు యాజమాన్లకు తొత్తులుగా మారి జరిపిన మారణకాండలో 8 కార్మికుల అమరులయ్యారు. వేలాదిమంది కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. అనేక మందిపై అక్రమ కేసులు బనాయించారు. 138 ఏళ్ల క్రితం కార్మికులు సాగించిన పోరాటం ఫలితంగా కార్మిక వర్గానికి కొన్ని హక్కులు దక్కాయి. ఆ త్యాగాల సాక్షిగా మనం ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ప్రాచుర్యంలోకి వచ్చింది. ప్రపంచ దేశాలు అన్నిట్లో కష్టజీవులు జరుపుకునే ఏకైక పోరాటం దినము మే, డే పండుగల కాకుండా దేశవ్యాప్తంగా కార్మికుల హక్కుల రోజు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు కమిటీ సభ్యుడు గురజాల శ్రీధర్, హమాలి సంఘం అధ్యక్షులు లచ్చయ్య, రాజనర్సు, భవన నిర్మాణ రంగం అధ్యక్షులు ఎడపల్లి బాబు, రాజలింగం, నరసయ్య, జగన్, కాంగ్రెస్ నాయకులు నల్ల మోహన్, కార్మికులు పాల్గొన్నారు.

## బి ఎన్ కె ఎస్ ఎస్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో బుధవారం భవన నిర్మాణ కార్మికుల సమైక్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు. మండల అధ్యక్షులు అనుముల మధుకర్ జెండా ఆవిష్కరించి కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ మే డే కార్మికుల జీవితాల్లో వెలుగు నింపిన రోజని కులమత ప్రాంతీయ భేదాలు లేకుండా జరుపుకునే పండుగ మేడే పండుగ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఓరుగంట సదయ్య, కాంపల్లి గణేష్, ప్రధాన కార్యదర్శి ఎండి మజీద్, కార్యదర్శి దూడం నరసయ్య, కోశాధికారి ముస్కు సంపత్ రెడ్డి, కొంత రాములు, చిలువేరు సదయ్య ,ముస్కు రాజేందర్, కదురు రాజయ్య, అయిత రాములు తదితర కార్మికులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం మహాసభ మద్దతు గడ్డం వంశీకృష్ణ కే

**- పెద్దపెల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం మహాసభ జిల్లాకన్వీనర్ ఇనుముల సతీష్**

**సూర్య మంథని**



వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కే మద్దతు అని మున్నూరు కాపు సంఘం మహాసభ జిల్లా కన్వీనర్ ఇనుముల సతీష్, తెలంగాణ మున్నూరు కాపు సంఘం డివిజన్ కో ఆర్డినేటర్ ఆకుల కిరణ్ పేర్కొన్నారు. బుధవారం మంథని పట్టణం ప్రెస్ క్లబ్ లో మున్నూరు కాపు సంఘం మహాసభ నాయకులు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపెల్లి పార్లమెంటు నియోజకవర్గంలోఉన్న మున్నూరు కాపుల మద్దతు గడ్డం వంశీకృష్ణకు తెలుపుతున్నట్లు వారు పేర్కొన్నారు. గడ్డం వంశీకృష్ణకు మున్నూరు కాపులకు విడదీయరాని సంబంధం ఉందని వారు తెలిపారు. మున్నూరు కాపుల ఆడబిడ్డ రోషినిని గడ్డం వంశీకృష్ణ వివాహం చేసుకున్నారని, పారిశ్రామికవేత్త యువ నాయకుడు గడ్డం వంశీకృష్ణ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధిస్తే మున్నూరు కాపులు అభివృద్ధి చెందుతారని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం లో ఉన్నటువంటి మున్నూరు కాపు సంఘం నాయకులు, మున్నూరు కాపు ప్రజలు వంశీకృష్ణకు మద్దతు పలికి హస్తం గుర్తుకు ఓటేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. మున్నూరు కాపు సంఘం మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్ సూచనల మేరకు గడ్డం వంశీకృష్ణకు మద్దతు ఇస్తున్నట్లు వారు పేర్కొన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో గతంలో గడ్డం వెంకటస్వామి, ఆయన తనయుడు గడ్డం వివేక్ వెంకటస్వామి ఎంపీగా విశేషమైన సేవలు అందించారని, వారి ఆశయాలకు అనుగుణంగా నడుస్తున్నటువంటి గడ్డం వంశీ కృష్ణ వివేక్ ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని వారు పిలుపునిచ్చారు. తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అండతో గడ్డం వంశీకృష్ణ గెలుపు ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, మున్నూరు కాపు సంఘం పట్టణ అధ్యక్షులు కొట్టే రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీ లు మంథని ప్రాంతానికి చేసిన అభివృద్ధి శూన్యమే

## - దేశ శ్రేయస్సు కై బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ను భారీ మెజారిటీ తో గెలిపించండి

## - బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి

సూర్య మంథని

మంథని నియోజకవర్గ బీజేపీ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిధిలుగా బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి , కాటారం పి ఏ సి ఎస్ చైర్మన్ చల్ల నారాయణ రెడ్డి హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ పార్టీ అభ్యర్థి శ్రీ గోమాస శ్రీనివాస్ గారిని మంథని నియోజకవర్గం నుండి భారీ మెజారిటీ ఇచ్చి గెలిపించాలని అన్నారు. ఈ రోజు భారతదేశంలో మన ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో జరుగుతున్నటువంటి అభివృద్ధినీ చూసి ప్రపంచ దేశాలే ఆశ్చర్య పోతున్నాయని, మన భారతదేశాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్న నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం జరిగిందన్నారు. ఈ రోజు తెలంగాణ రాష్ట్రములో అధికార పార్టీ నాయకులు చెప్పుకున్నటువంటి రేషన్ బియ్యం మోడీ గారు, బీజేపీ పార్టీ ఇస్తున్నవేనని, ఈ రోజు భారతదేశంలో నరేంద్ర మోడీ నేతృత్వంలో సస్యాశ్యామలంగా, బార్డర్లో ప్రశాంతమైన,



శాంతియుతమైన వాతావరణాన్ని కల్పించిన మోడీ గారిని మళ్ళీ గెలిపించుకునే బాధ్యత మన అందరికి ఉందన్నారు. 500సంవత్సరాల కల అయోధ్య శ్రీ రాములవార ఆలయ నిర్మాణం చేసింది బీజేపీ పార్టీ నరేంద్ర మోడీ గారేని, కరోన కష్ట కాలంలో ప్రపంచమే తలకిందులు అవుతున్న సమయంలో నరేంద్ర మోడీ దేశాన్నే ఆదర్శంగా కరోనా టీకాలు ఇప్పించి భారతదేశ ప్రజలనే కాకుండా ప్రపంచ దేశాలకు ఉచితంగా టీకాలు పంపిణి చేసిన ఘనత ఇయ్యాల నరేంద్ర మోడీ గారిదని, ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో భారతదేశం అంతటా రింగ్ రోడ్డుకు, నేషనల్ హైవే లు, వేలాది కోట్ల రూపాయల తో రైల్వే స్టేషన్ లో పునరుద్ధరీకరణ, ఇలా చెప్పుకుంటే పోతే వందలాది పనులు చేసిన మోడీ గారిని మరొక్క సారి గెలిపించాలని, కిసాన్ యోజన,ఉపాధి హామీ, త్రిపుల్ తలాక్, ఆయుష్మాన్ భారత్, ముద్ర లోన్,జమ్మూ కాశ్మీర్ అల్లర్లు 370 జీవో ద్వారా శాంతియుతమైన ప్రాంతాలను చేస్తున్న బీజేపీ పార్టీకి మద్దతుగా నిలవాలని ,ఈ రోజు మన తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీ, కాంగ్రెస్ పార్టీకి చెమటలు పట్టిస్తుందని , భారతదేశంలో 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో చేసింది ఏం లేదని, అభివృద్ధిలో మంథని నియోజకవర్గంలో 30సంవత్సరాల నుండి ఏలుతున్న దుద్దిల్లా శ్రీధర్ బాబు కుటుంబం మనప్రజలకు చేసింది ఏమి లేదని ,ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తూ, బీజేపీ పార్టీ మీద విషం చిమ్మే ప్రయత్నం చేస్తుందన్నారు. కాబట్టి ప్రజలందని కోరుతున్నది ఒకటేని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ పార్టీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ గారికి అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మంథని నియోజకవర్గ మండలాల అధ్యక్షులు, ఇంచార్జి లు, జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## ఎల్ఐసీ కార్యాలయంలో ఘనంగా ప్రపంచ కార్మికుల దినోత్సవ వేడుకలు

సూర్య జగిత్యాల

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎల్ఐసి కార్యాలయ ఆవరణలో బుధవారం ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మేడే సందర్భంగా జెండా కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ వేడుకలను ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి ఎవోఐ) జగిత్యాల శాఖ అధ్యక్షులు ఆమందు రాజ్ కుమార్ అధ్యక్షతన ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు, ఏజెంట్లకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న మే డే ఉత్సవాలు కార్మికులకు, కర్శకులకు ఎంతో ఆనందాన్ని ఇస్తున్నాయని పేర్కొన్నారు. జగిత్యాలలో మొట్ట మొదటి సారిగా ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు జరుపడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎఓఐ ప్రధాన కార్యదర్శి రేగొండ లక్ష్మి కాంతం, కోశాధికారి మహంకాళి ప్రభాకర్, చీఫ్ అడ్వైజర్ ఏనుగు గంగారెడ్డి ల ఆధ్వర్యంలో ఏజెంట్స్ అందరూ కార్మికులకు, శ్రేయోభిలాషులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఆల్ ఇండియా మీడియా అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, క్లియా డివో అక్కినపెల్లి చంద్ర శేఖర్, ఉద్యోగ సంఘ నాయకులు రాం ప్రసాద్, రిటైర్డ్ ఎంఈవో జల్ద అశోక్ తదితరులు కార్మికుల దినోత్సవం గురించి ప్రసంగించారు.

ఎవోఐ నాయకులు రౌతు నర్సయ్య, టి.రాజారెడ్డి, జి.రాజేశం, పుల్కం జలపతి, ఆనంద్ రెడ్డి, పుల్లూరి ఆంజనేయులు, తాటికొండ వినయ్, నల్ల మనోహర్, రవి, సతీష్, సిబ్బంది రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు

సూర్య ముత్తారం



ముత్తారం మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సమైక్య సంగం జిల్లా ఉపాధ్యక్షులు తిరుణహరి రాజు ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల అధ్యక్షులు కొలాని కుమారస్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల రాజయ్య, మధురకవి శ్రీనివాస్, సిద్ధ శ్రీనివాస్, గాడిచెర్ల రమేష్, భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సంతాప సభలుగా బిఆర్ఎస్ నేతల ప్రెస్ మీట్లు

సూర్య, సెంటినరీ కాలనీ

బిఆర్ఎస్ నేతల ప్రెస్ మీట్లు చూస్తుంటే హంతకులే సంతాప సభలు నిర్వహిస్తున్నట్లుగా ఉందని రామగిరి మండలం కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని బేగంపేట గ్రామంలో రాజకీయాలకతీతంగా హమాలీ సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలు ప్రశాంతంగా జరుగుతుండగా స్థానిక మాజీ సర్పంచ్ (బిఆర్ఎస్) భర్త బుర్ర శంకర్, బిఆర్ఎస్ ఎన్నికల ప్రచార ఏపీ15టిఎ8885 రథాన్ని పిలిపించి ఎన్నికల నియమావళికి విరుద్ధంగా మేడే వేడుకల్లో పాటలు పాడించి ఘర్షణకు కారణమైన బుర్ర శంకర్ ను మందలించాల్సిన బిఆర్ఎస్ నాయకులు బుద్ధి గడ్డి మేసిందని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. బేగంపేట గ్రామంలో మాజీ సర్పంచ్ భర్త బుర్ర శంకర్ చేసిన అవినీతి అన్యాయాల పైన దాసరి శివ నిరంతర పోరాటం చేస్తే రామగిరి పోలీస్ స్టేషన్ లో దాసరి శివపై అనేక తప్పుడు కేసులు పెట్టిన హీనమైన చరిత్ర బుర్ర శంకర్ మరియు బిఆర్ఎస్ నాయకులదేనని గుర్తుచేశారు. బిఆర్ఎస్ నేతలే హంతకులై సంతాప సభలు నిర్వహించడం పై జాలి వేస్తుందని ప్రెస్ మీట్లు పెడితే న్యాయవాద దంపతుల హత్యలపై లాకప్ డెత్ లపై దొంగ దందాలపై మీడియా సమావేశాలు నిర్వహించాలని హితవు పలికారు. ప్రెస్ మీట్ల పేరుతో ప్రజలకు గతంలో లాగానే అబద్దాలు చెప్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కన్వీనర్ ముస్త్యాల శ్రీనివాస్, మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్, సెంటినరీ కాలనీ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాటం సత్యం, నాయకులు బుచ్చన్న రాంనారాయణ, బేగంపేట టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కల్వల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ నాయకులపై దాడిని ప్రజలు గమనిస్తున్నారు

సూర్య, సెంటినరీ కాలనీ

రామగిరి మండలం బేగంపేట మాజీ సర్పంచ్ భర్త బుర్ర శంకర్ గౌడ్ ను బుధవారం బీఆర్ఎస్ ఎంపీ మంథని ఎన్నికల ఇంచార్జ్ ఓరిగంటి రమణారావు పరామర్శించారు. మంథని నియోజకవర్గం లో ఒక పథకం ప్రకారం మంత్రి శ్రీధర్ బాబు అనుచరులు తమ బీ.ఆర్.ఎస్ నాయకుల పై దాడులు చేస్తున్నట్లు ఆరోపించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శంకేసి రవీందర్, కాపురబోయిన. భాస్కర్,శ్రీనివాస్ రెడ్డి,రాచకొండ లక్ష్మణ్,గాజుల ప్రసాద్, మారగోని కుమారస్వామిలు ఉన్నారు.

## ప్రపంచ కార్మికుల సంఘటిత శక్తికి ప్రతీక మే డే

### - మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమా సురేష్ రెడ్డి

సూర్య మంథని



మంథని మున్సిపల్ కార్యాలయంలో మేడే వేడుకలను చైర్ పర్సన్ పెండ్రు రమా సురేష్ రెడ్డి కార్మికులు, కౌన్సిలర్లతో కలిసి ఘనంగా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్మికులను ఆమె పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి మాట్లాడుతూ 24 గంటలు సమాజం పట్ల పూర్తి అవగాహనతో, నిబద్ధతతో పని చేసే కార్మికుల పట్ల ప్రభుత్వాలు ఎన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన తక్కువేనని తెలిపారు. 1886 సంవత్సరంలో షికాగోలో జరిగిన సంఘటన మేడే పుట్టుకకు కారణమైందని తెలిపారు. ప్రపంచ కార్మికుల హక్కుల కోసం అనేక కార్మిక ఉద్యమాలు జరిగాయని దీనిలో ప్రధాన ఏజెండా కార్మికులకు 8 గంటల పని దినాలను కేటాయించాలంటూ జరిగిన ఉద్యమాల్లో అనేక మంది కార్మికులు తమ ప్రాణాలను అర్పించారని, వారి ప్రాణ త్యాగాలకు గుర్తుగా మే 1 తేదీని ప్రపంచ కార్మికుల దినోత్సవంగా అన్నిదేశాలు గుర్తిస్తున్నాయని కొన్ని ప్రాంతాల్లో కార్మికులకు సంబంధించిన సంక్షేమ పథకాలను సైతం మే1 తేదీన అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కౌన్సిలర్లు చొప్పకట్ల హనుమంతు, వికే రవి, కాంగ్రెస్ నాయకులతో పాటు మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీకే...మాదిగ హక్కుల దండోరా మద్దతు

### -పెద్దపల్లి ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీనే గెలిపించండి

### -ఎం. హెచ్. డి రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ

సూర్య, సెంటినరీ కాలనీ

కాంగ్రెస్ పార్టీకే మాదిగ హక్కుల దండోరా సంపూర్ణ మద్దతును ప్రకటించడం జరిగిందని, పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ కోరారు. కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాదిగ జాతి అభివృద్ధి కి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని, ప్రతి నియోజకవర్గంలో మాదిగలకు ప్రత్యేకంగా కమ్యూనిటీ భవన నిర్మాణం తో పాటు మండలాల్లో అవసరమైన చోట భవన నిర్మాణాలు చేపడుతామని, అన్ని విధాల అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన హామీ ఇవ్వడం వల్లనే మాదిగ హక్కుల దండోరా కాంగ్రెస్ పార్టీకి, ఆపార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి యైన గడ్డం వంశీ కి సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు వెల్లడించారు. మాదిగలు కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ కి ఓట్లు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఆ సంఘం ఉపాధ్యక్షులు వడ్లూరి శ్రీనివాస్, జిల్లా కన్వీనర్ కండె కుమార్, నాయకులు తోకల మల్లేష్, కుక్క రవీందర్, సాట్ల రాయమల్లు, మంథని రామస్వామి, కల్వల ప్రకాష్, చిప్పకూర్తి కనకయ్య, చిప్పకూర్తి శంకర్ లు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన

సూర్య, సెంటినరీ కాలనీ

ఇటీవల విడుదల అయిన పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరచి 10/10 జిపిఎ సాధించి ఉమ్మడి కమాన్ పూర్ మండలంలో మొట్ట మొదటి స్థానం సాధించిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి కొలిపాక కృష్ణ మనోహర్ ను మరియు అక్షర (9.8), రాజ్ కుమార్ (9.7), కార్తీక్ (9.7), అమూల్య (9.5), అక్షయ (9.5), సుమిత్ (9.2), విఘ్నేష్ (9.2), యశ్వంత్ (9.2), శ్రీ నిధి (9.2), శ్రీజ (9.2), అను శ్రీ (9.2), ఆశ్రిత (9.2), ఆకాష్ (9.0), శిరీష (9.0), ఆశ్రిత (9.0), నంద కిషోర్ (9.0) లను పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు బర్ల శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు.



# కే. సి. ఆర్ హయాంలోనే సుభిక్ష పరిపాలన...

### -పెద్దపల్లి ఎంపీగా కొప్పుల ఈశ్వర్ నే గెలిపించండి -పుట్ట మధు పై అర్థ రహిత ఆరోపణలు మానుకోవాలి

### -కమాన్ పూర్ ఎంపిపి రాచకొండ లక్ష్మి

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్రం వచ్చాక కే. సీ. ఆర్ ముఖ్యమంత్రిగా పరిపాలించిన పదేండ్ల కాలం సుభిక్షంగా ఉందని కమాన్ పూర్ ఎంపిపి రాచకొండ లక్ష్మి అన్నారు. కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మోసపూరితమైన వాగ్దానాలతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఐదు నెలల కాలంలో వారి పరిపాలన తీరు ఎలా ఉందో ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఎన్నికల వేళ ఆరు గ్యారెంటీలతో పాటు అనేక హామీలు ఇచ్చిందని వాటిని అమలు చేయకుండా దాటవేసే ధోరణిని అవలంభిస్తుందాన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం వాసి... ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా నాయకుడు కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను కోరారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన పేదింటి బిడ్డను అయినా తనకు కమాన్ పూర్ మండల పరిషత్ అధ్యక్షురాలుగా బీ. ఆర్. ఎస్ పార్టీ మంథని



నియోజకవర్గం ఇంచార్జి, జడ్పి చైర్మన్ పుట్ట మదన్న అవకాశం కల్పించారన్నారు. పుట్ట మధు ఎంతో మంది బీసీ వర్గానికి చెందిన రాజకీయ ఎదుగుదలకు కృషి చేశారన్నారు. అలాంటి నాయకుడిపై అర్ధరహిత ఆరోపణలు చేయడం సరికాదన్నారు. నిన్న ఎంపీటీసీ పదవికి రాజీనామా చేసిన సభ్యులు బీసీ నైనా తనకు ఎప్పుడు రాజకీయ సహకారం, ప్రోత్సాహం అందివ్వలేదని ఆరోపణలు సరికాదన్నారు. ఒకరిపై ఆరోపణలు చేసే ముందు తమ నడవడిక పై వ్యవహార శైలిపై కూడా పునరాలోచించుకోవాల్సిన అవసరం ఉందని గుర్తుంచుకోవాలన్నారు. తాను బీసీ సామాజిక వర్గానికి చెందిన బిడ్డను ఎంపీపీగా నాకు అవకాశం కల్పిస్తే ఎన్నడైన ఆ నాయకుడు మాకు సహకరించింది లేదన్నారు. నాకు ఉన్న ఎంపీపీ పదవిని లాగేసుకునేందుకు పలు మార్లు ప్రయత్నాలు చేసిన మాట వాస్తవం కాదా. అని ప్రశ్నించారు. చివరకు 6 నెలల పదవి కాలం ముందు కూడా నన్ను ఎంపీపీ పదవి నుంచి తప్పుకోవాలని ఆ నాయకుడు మా ఇంటికి వచ్చి కోరాడని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి నాయకుడు బీసీ ల గురించి, బీసీ నాయకుడైనా జడ్పీ చైర్మన్ పుట్ట మదన్న గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ జడ్పీటిసి మేకల సంపత్ యాదవ్, బీ. ఆర్. ఎస్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, కమాన్ పూర్, సిద్దిపల్లె, పెంచికల్ పేట్ మాజీ సర్పంచ్ లు నీలం సరిత, తాటికొండ శంకర్, కొండ వెంకటేష్, ఆకుల గట్టయ్య, ఏ. ఎం. సి వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, నాయకులు పోలుదాసరి సాయికుమార్, బొల్లపెల్లి శంకర్ గౌడ్, తోట వీరయ్య, సుధాకర్, రాచకొండ రవి, నీలం శ్రీనివాస్, తోట రాజ్ కుమార్, ఎలబోయిన రామ్మూర్తి, పవన్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జబ్బార్ ఖాన్ దంపతుల పెళ్లి రోజు వేడుకలు.

### -అనాధాశ్రమంలో అన్నదానం.

### -ప్రెస్ క్లబ్ లో కేక్ కటింగ్

**సూర్య, సెంటినరీ కాలనీ**

సీనియర్ పాత్రికేయుడు జబ్బార్ ఖాన్ దంపతులు నిండు నూరేళ్లు వర్ధిల్లాలని కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు సామాజికవేత్త డాక్టర్ దేవి లక్ష్మీనరసయ్య అన్నారు. కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ జబ్బర్ ఖాన్ 38వ పెళ్లిరోజు వేడుకలు వేర్వేరుగా ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వైనాల రాజు ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో కమాన్ పూర్ లోని ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి జబ్బార్ ఖాన్ కు పెళ్లి రోజు శుభాకాంక్షలు కాంగ్రెస్ నాయకులు తెలియజేశారు. అలాగే మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకు వద్ద ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో అంబలిని పలువురికి పంపిణీ చేశారు. పెళ్లిరోజును సేవా కార్యక్రమం గా మలిచిన జబ్బర్ ఖాన్. అని అన్నారు.. సీనియర్ జర్నలిస్టు సేవా రత్న శిరోమణి అవార్డు గ్రహీత జబ్బర్ ఖాన్-సాజిదానశ్రీన్ 38 వ పెళ్లిరోజు సందర్భాన్ని పురస్కరించుకొని ఎండి హెచ్ డబ్ల్యు ఎస్ బాలల సంరక్షణ సంస్థ గోదావరిఖని లో విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి వారికి స్వీట్స్ తినిపించి అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత రత్న డాక్టర్ దేవీ లక్ష్మీ నరసయ్య. ప్రముఖ న్యాయవాది. మహిళా కాంగ్రెస్ లీగల్ సేల్ చైర్పర్సన్ గడమల్ల వరలక్ష్మి. దేవి రితిక్. ఆశ్రమ నిర్వాహకులు పోచంపల్లి రాజన్న విద్యార్థులు పాల్గొన్నారు.. అన్నదానం అన్నదానాల కన్నా గొప్పది అని జబ్బర్ ఖాన్- సాజిదనస్రిన్ దంపతులు నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో జీవించాలని ప్రముఖ న్యాయవాది గడమల్లవరలక్ష్మి అన్నారు. ఆశ్రమానికి నా వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వైనాల రాజు, గాండ్ల మోహన్, కుక్క రవి, కొంతం శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్, గుర్రాల చంద్ర మౌళి, ఛత్రపతి శివాజీ యువసేన వ్యవస్థపకుడు జంగపెల్లి శ్రీనివాస్, యాదగిరి, రాజయ్య, చొప్పరి రాజయ్య, మారవేణ ముత్యాలు, తంగళ్ళపల్లి నరేష్, మంథని రామస్వామి, ఇరువురాళ్ల కుమార్, చాట్ల రాయమల్లు, చిక్కుళ్ళ శ్రీనివాస్, అధ్యక్షులు జంగపెల్లి సతీష్, నాయకులు అనిల్, శ్రీనివాస్, సురేష్, అంజి, రాజు, తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా మేడే వేడుకలు

### -కార్మికుల సమస్యలు వెంటనే రాష్ట్రప్రభుత్వం పరిష్కరించాలి

### -సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగరాల భూమేశ్వర్

**సూర్య మల్యాల**

మే డే వేడుకల సందర్భంగా పెగడపల్లి మండల కేంద్రం తో పాటు కిచులాటపల్లి, ఎల్లాపూర్ గ్రామాల్లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ ఏ ఐ టి యు సి జెండానుఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా అసంఘటిత కార్మికులు సంఘటితమై తమ హక్కుల సాధనకై పోరాడాలన్నారు. ప్రభుత్వ రంగ కార్మికులకు జీవోనెం. 60 ని అమలు పరచాలి కార్మికులందరికీ పని భద్రత కల్పించాలి కనీస వేతన చట్టం 26000 అమలు చేయాలి. ఆటో కార్మికుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వారి సమస్యను పరిష్కరించాలి. గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ వర్క్ విధానాన్ని సవరించి జడ్పీ నిధుల నుంచి జీతాలు చెల్లించాలి పెట్టుబడిదారీ విధానానికి అనుకూలంగా ఉన్న 4 లేబర్ కోడ్ లను రద్దుచేసి 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించిఅమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శనిగారపు ప్రవీణ్ %ూా.×ు.ఖ.జ% మండల కన్వీనర్ రాచర్ల సురేష్ మండల నాయకులు విలాసాగరపు రమేష్, ఉప్పులంచ రాము, జుట్టు శేఖర్, మెరుగు శ్రీనివాస్, %వీూ.ు.జ% బొమ్మన జమున- స్వామి ఐల్నేని సాగర్ రావు,పలుమారు మల్లేశం, పెద్ది రమేష్, బొమ్మనశంకర్, బొమ్మన బాబు, వద్లూరి రాజయ్య, కోలపురి హనుమంతు, రౌట్ల స్వామి, ఎర్రయ్య, సిగిరి రాజకుమార్, తడగొండ అంజయ్య,రౌట్ల లచ్చయ్య,భోగ అంజయ్య, మల్లారపు అంజయ్య, నంది రాజయ్య, బక్క శెట్టి లచ్చయ్య, మల్లారపు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు...

## పారిశుద్ధ్య కార్మికులకు ఘనంగా సన్మానం

**సూర్య ఓదెల**

ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వదల మండలంలోని ఓదెల మడక గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి గ్రామపంచాయతీ లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. వారికి మే డే శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి కాటం భాస్కర్ పంచాయతీ కార్యదర్శులు సత్యనారాయణ రెడ్డి ,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లమ్మ తల్లి దీవెనలతో ప్రజల సుభిక్షంగా ఉండాలి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఎల్లమ్మ తల్లి దీవెనలతో నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని బిజెపి రాష్ట్ర నాయకులు ఎగోలపు సదయ్య గౌడ్ అన్నారు. కాల్వశ్రీరాంపూర్ మండలం, మల్యాల గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎల్లమ్మ తల్లి ( పట్నాలు ) బోనాల కార్యక్రమంలో పాల్గొని ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని ఆయన అమ్మవార్లకు ప్రత్యేక పూజ నిర్వహించి, అమ్మ వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏగోలపు సదయ్య గౌడ్ మాట్లాడుతూ అమ్మ వార్ల దీవెనలతో నియోజకవర్గంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో,సుఖ సంతోషాలతో,పాడి పంటలతో సువిశాలంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## కార్మికులకు చట్టబద్ధంతో కూడిన హక్కులు కల్పించాలి

**సూర్య ఎండపల్లి**



మండలలోని రాజారాంపల్లి గ్రామంలో ఏ ఐ టీ యు సి. ఆధ్వర్యంలో బుధ వారం దుద్దేల మల్లేష్ , జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ. అందరూపోరాటం చేస్తూ రాత్రీ పగలు మేము కంపెనీలల్లో పని చెయ్యలేమాని సమ్మెకు దిగి ఏనిమిది. గంటలు. మాత్రమే పని చేస్తామని పోరాటం చేస్తే అక్కడి ప్రభుత్వం పోరాటం చేస్తున్న కార్మికుల పైనా కాల్పులు జరిపేతే చికాగో నగరాన పుట్టిన జెండా రక్తం తో తాడిసిన తెల్ల చొక్కా నే ఇ నాడు ఎర్ర జెండా. కార్మికుల పక్షణ నీలా బడ్డ మే డే జెండా గా నిలిచింది. ఈనాడు రాష్ట్రా ప్రభుత్వాలు గాని. కేంద్ర ప్రభుత్వలు గాని కార్మికులను పటించుకోవడం లేదు వాళ్లకు రావాల్సిన హక్కులను కా లరస్తున్నారు ఇప్పుడున్న.బి జె పీ. ప్రభుత్వం కార్మికుల చట్టాలను ఎత్తి వేస్తుంది . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా భారత దేశంలో పని చేసే ప్రతి కార్మికులకు చట్ట బద్ధత తో కూడిన హక్కులు కల్పంచాలని మే డే రోజున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దుద్దేల. మల్లేష్ సిపిఐ జిల్లా నాయకులు.. సంఘ రాజయ్య. జల్లే రామయ్య. మండల శ్రీధర్. భారత. లింగయ్య. ఈరి లింగయ్య. అమ్ముల తిరుపతి. బొల్లి శ్రీధర్. దుర్గం. అర్జయ్య. దర్శనాలా భూమయ్య. పన్నాల ఐలయ్య. సంఘ ఓదెలు. మొగిలి జంపయ్య పాల్గొన్నారు.

## శిక్షణ శిబిరాలతో క్రీడల్లో నైపుణ్యత పెరుగుతుంది

**సూర్య, హుజురాబాద్**

విద్యార్థిని, విద్యార్థులకు వేసవి కాలంలో నిర్వహించే శిక్షణ శిబిరాల ద్వారా వారికి క్రీడల్లో నైపుణ్యత పెరుగుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మే ఒకటి నుండి 31వ తేదీ వరకు హుజురాబాద్ హాకీ క్లబ్ ఆధ్వర్యంలో హాకీ క్రీడాకారులకు వేసవి కోచింగ్ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా పలువురు క్రీడాకారులు మాట్లాడుతూ హుజురాబాద్ క్రీడలకు పుట్టినిల్లని, ఈ ప్రాంతంలో బాల, బాలికలు మంచి క్రీడాకారులుగా తయారవుతారని అన్నారు. నెల రోజుల పాటు జరిగే ఈ శిక్షణ శిబిరాన్ని బాలబాలికలు తమ క్రీడా నైపుణ్యాన్ని పెంచుకోవడానికి ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హాకీ ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్, హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గనిశెట్టి ఉమ మహేశ్వర్, సేవ్ ది ట్రీస్ అధ్యక్షులు వర్ధినేని రవీందర్, కోచ్ తిరుణహరి శ్రీనివాస్, హాకీ సీనియర్ క్రీడాకారులు ఆరెల్లి రమేష్, బోడిగే తిరుపతి, భూసారపు శంకర్, పిఈటి సాదుల శ్యాం సుందర్, కౌన్సిలర్ తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, పిడి కొన్ని రాజిరెడ్డి, మోటపోతుల వినయ్, రాజ్ కుమార్, రాజు, వంశీ, విపుల్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

### రాజిరెడ్డికి ఘన సన్మానం....

ఇటీవల పదవి విరమణ చేసిన ఫిజికల్ డైరెక్టర్ కొన్ని రాజిరెడ్డికి బుధవారం హాకీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది. రాజిరెడ్డి పదవి విరమణ చేసినప్పటికీ క్రీడాకారులకు తమ అనుభవంతో నైపుణ్యతను పెంచాలని పలువురు కోరారు.



# పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కు పకడ్బందీగా ఏర్పాట్లు

## -ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి - మే 3 నుంచి 8 వరకు పోలింగ్ ప్రక్రియ

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వర్తించే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోనేలా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు సూచించారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కోసం కరీంనగర్ లోని జ్యోతినగర్ సెయింట్ అల్ఫోన్స్ పాఠశాలలో కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలి ంచారు. ఈనెల మూడవ తేదీ నుంచి 8వ తేదీ వరకు అర్హులైన ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగి ంచుకోవాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పోలింగ్ కేంద్రాన్ని కరీంనగర్లోని సెయింట్ ఆల్ఫోన్స్ పాఠశాలలో ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొం టున్న కరీంనగర్, చొప్పదండి, హుజురా బాద్, మానకొండూర్, నియోజకవర్గాల్లోని అర్హులైన ఉద్యోగులందరూ ఓటు హక్కు వినియోగించు కునేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎండలు మండిపోతున్న నేప థ్యంలో నీడ వసతి, తాగునీరు సౌకర్యం కల్పించాలని, ఇతర సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. పోలింగ్ సందర్భంగా క్యాటగిరీ వైజ్ గా పోస్టల్ బ్యాలెట్స్ ను బండల్స్ గా చుట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. కౌంటిం గ్ చేసే సమయంలో ఇబ్బందులు ఎదురు కాకుండా చూసుకోవాలని తెలిపారు. ఎలాంటి సమస్యలు రాకుండా జాగ్రత్తగా తగిన ఏర్పాట్లు చేపట్టాలని పేర్కొన్నారు. ఉద్యోగులం దరికీ ఆయా నియోజకవర్గాల వారీగా అధికారులు సమాచారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి తప్పిదాలు తలెత్తకుండా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శ్రీనివాస్, ఆర్డీవో కే మహేశ్వర్, పరిశ్రమల శాఖ జీఎం నవీన్ కుమార్, కరీంనగర్ రూరల్, అర్బన్ తహసీల్దార్లు నవీన్ కుమార్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య చొప్పదండి**



ఎస్ఎస్సి ఫలితాల్లో 10 జీపీఏ సాధించిన చొప్పద ండి శ్రీ కృష్ణవేణి హై స్కూల్ విద్యార్థిని కె.అక్షిత ను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభినం దించారు. ఈ సంద ర్భంగా ప్రోత్సహకరంగా కొంత నగదు బహుమతి అందచేశారు. అనంతరం మాట్లాడుతూ భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించాలని ఆశీస్సులు అందచేశారు. ఈ కార్యక్రమం పాఠశాల కరస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేడి శంబయ్య, టీచర్లు సంభారాజ్,సతీష్,స్వామి, శ్రీనివాస్, హకీమ్,సంధ్య తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ గ్రామ గ్రామ ప్రచారం

**సూర్య ఎండపల్లి**

మండలం లోని పడకల్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలు రైతు హమాలి సోదరుల తో బుధవారం బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కొప్పుల ఈశ్వర్ గతంలో చేసిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు వారికి వివరిస్తూ. భారాస పార్టీ మండల మాట్లాడుతూ నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తీర్చడంలో విఫలం చెందారని.రానున్న ఎన్నికల్లో అందరూ బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి కొప్పులఈశ్వర్ ని గెలిపించాలని ఉపాధి హామీ కూలీలను రైతు హమాలీలను కోరారు. కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ కంది లావణ్య గ్రామశాఖ అధ్యక్షులు మేకల అంజి గాధం భాస్కర్ తెలంగాణ ఉద్యమ కారుడు పడిదం వెంకటేష్ బీసీ సెల్ మండల అధ్యక్షులు చింతల తిరుపతి %ూ౩% సెల్ మండల వైస్ ప్రెసిడెంట్ గౌరి చిరంజీవి పాల్గొన్నారు



## కేసిఆర్ రోడ్ షోను విజయవంతం చేయాలి

### - కొలిపాక శ్రీనివాస్

**సూర్య, హుజురాబాద్**

ఈనెల రెండవ తేదీ గురువారం రోజున హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంటలో బిఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కే. చంద్రశేఖర రావు రోడ్ షో ను విజయవంతం చేయాలని హుజురాబాద్ పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని పలు వీధుల్లో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, ఇతర టిఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తప్పనిసరిగా కారు గుర్తు గెలవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇబ్బడి ముబ్బడిగా అలవి కాని వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిందని అన్నారు. గెలిచిన తర్వాత వాగ్దానాల అమలు పట్ల సీఎం రేవంత్ రెడ్డి శ్రద్ధ వహించడం లేదని అన్నారు. కరెంటు కోతలు ఒకవైపు.... నీటి కోతలు మరొకవైపు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు. మహిళలకు రూ. 2500 ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఆ ఊసే లేదని అన్నారు. సాగునీటికి, తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు రైతుల గోసను పట్టించుకునే నాథుడే లేడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వాగ్దానాల పేరిట ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కొద్దినాళ్లలోనే ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల తీవ్ర సంతృప్తి నెలకొందని అన్నారు. ప్రతి ఒక్కరూ కేసిఆర్ ఉంటే ఈ నష్టాలు ఉండేవి కావని అంటున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్ ను బలపరచాలని ఆయన కోరారు. వేలాదిగా జమ్మికుంట కేసీఆర్ రోడ్ షోకు తరలిరావాలని ఆయన కోరారు.

## రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ప్రణవ్

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలోని విగ్రహ ప్రతిష్టాపన అంగరంగ వైభవంగా గౌడ కులస్తులు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని మొక్కులు సమర్పించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## కార్మికులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వాలు కృషి చేయాలి

### - హమాలీ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు పొలాస నరేందర్

**సూర్య,వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, అంతర్జాతీయ కార్మిక దినోత్సవం శుభసం ధర్భంగా వేములవాడ మండల హమాలీ కార్మిక కార్యాలయం ముందు సంఘ గౌరవ అధ్యక్షులు పొలాస నరేందర్ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేసి,రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కార్మికులు చాలీ-చాలని కూలీలతో జీవనాన్ని సాగిస్తున్నారని,రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ పథకాలు ముందుగా అన్ని వర్గాల కార్మికులకు అందేలా ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు.కార్మికులకు ఇండ్ల స్థలాలను,డబుల్ బెడ్ రూమ్ లను మంజూరు చేయాలని,నిత్యావసర ధరలుపెరిగిన నేపథ్యంలో కార్మికుల కూలీలు పెంచాలని,అన్ని రకాల పెన్షన్లు అందించాలని,ఉచిత విద్య,వైద్యం,ప్రమాద భీమా సౌకర్యాలు కల్పించి,వాటిని వెంటనే అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హమాలీ కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు పొలాస నరేందర్ డిమాండ్ చేశారు.

## వ్యాపారస్తులను కలిసిన ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ

### -కేంద్రం నుంచి నిధుల వరద రావాలంటే వంశీకృష్ణను గెలిపించండి

### -రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**

పట్టణంలోని లక్ష్మీనగర్ కు చెందిన వ్యాపారస్తులను కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ స్వయంగా కలుస్తూ తనను ఎంపీగా గెలిపించాల ంటూ అభ్యర్థించారు. ఈ మేరకు బుధవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తో కలిసి వంశీకృష్ణ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ ప్రధాని కావాలి అంటే తనను ఎంపీగా గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజల తో పాటు వ్యాపారస్తులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ పెద్దపల్లి ఎంపీ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటే, భవిష్యత్తులో కేంద్రం నుంచి ఈ ప్రాంత అభివృద్ధికి నిధుల వరద వస్తుందని అన్నారు. పెద్దపల్లి గడ్డ గడ్డం కుటుంబం అడ్డా అని వంశీకృష్ణను పెద్దపల్లి ఎంపీగా రికార్డు స్థాయి మెజారిటీతో గెలిపించాలని రాజ్ ఠాగూర్ వ్యాపారస్తులను, ప్రజలను కోరారు. బీఆర్ఎస్, బిజెపి పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో పాటు పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా మే డే ఉత్సవాలు

**సూర్య, హుజురాబాద్**



ప్రపంచ కార్మికుల దినోత్సవంను పురస్కరించుకొని బుధవారం హుజు రాబాద్ పట్టణంలో మేడే ఉత్సవాలు కార్మికులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు కార్మిక సంఘా లు అరుణ పతాకాన్ని ఎగురవేసి నివాళులు అర్పించారు. హుజురాబాద్ మున్సిపల్ ఆఫీస్ ఆవరణంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో, ప్రధాన తపాలా కార్యాలయం వద్ద, వివిధ రైస్ మిల్లుల వద్ద, బస్టాండ్ వద్ద ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మే డే వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘ అధ్యక్షులు ఎండి. అజ్జు, ఉపాధ్యక్షులు రాసపల్లి సరోజన, గౌర్రె సమ్మక్క, ప్రచార కార్యదర్శి బొరగాల కుమార్, రాజు, గొట్టం రాజమౌళి, రాసపల్లి క్రాంతి కుమార్, ప్రచార కార్యదర్శి కుంటాల రాజేశ్వరి, సభ్యులు రామగిరి సులోచన, వినోద, సుశీల, సాంబయ్య, ముఖ్య సలహాదారులు అంద వీరస్వామి, పోస్టల్ ఉద్యోగుల సంఘం నాయకులు యు. మహేందర్, తిరుమలేష్, పత్తి అమర్నాథ రెడ్డి, సమ్మయ్య, రమేష్, కార్మికులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

### -గడ్డం వంశీ కృష్ణ

**సూర్య వెల్గటూర్**



పెద్దపల్లి ఎంపి గా ఆశీర్వాదించి పార్లమెంట్ కు పంపిస్తే అందరికి అండగా ఉంటూ ఈ ప్రాంత అభివృద్ధి కి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ అన్నారు.ఎన్నికల ప్రచారం లో భాగంగా బుధవారం వెల్గటూర్ మండలం చెగ్యాం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి గడ్డం వంశీకృష్ణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గతంలో తాత వెంకటస్వామి ప్రజల సంక్షేమం కోసం ఆహర్నిశలు కష్టపడేవారని, అయన అడుగు జాడలల్లో నడిచి ప్రజా సంక్షేమం, ఈ ప్రాంత అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నారు.ఎంపీగా ఆశీర్వాదించి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో ఎండి భాషీర్,శైలందర్ రెడ్డి, రంగు తిరుపతి, మంజుల, రామ్మోహన్ రావు, గాజుల విజయ్, పూదరి రమేష్, పొట్లపల్లి సత్యనారాయణ రావు, తుమ్మల గోపాల్ రెడ్డి, తోడేటి బల్లింగ గౌడ్, దేవి రవీందర్, కనుకుట్ల రఘువర్ధన్, రవితేజ, పవన్, సురేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

## - కోనరావుపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం. - ఆడిషనల్ ఎస్పీ చంద్రయ్య

**సూర్య కోనరావుపేట**

విద్యార్థులు చదువు తో పాటు క్రీడల్లో రాణించాలని ఏఎస్పీ చంద్రయ్య అన్నారు. బుధవారం కోనరావుపేట మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా ఉంచేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల వేములవాడ ఎల్లారెడ్డిపేట్ కోనరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నెలరోజుల పాటుగా ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నెలరోజులపాటు జరిగే ఉచిత శిక్షణ శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత వేసవి శిక్షణ




శిబిరం లో కబడ్డీ, వాలీబాల్, అర్చరీ, యోగ, క్రికెట్, కరేటే, మార్షల్ ఆర్ట్స్ మొదలగు క్రీడలతో పాటు,పోలీస్ శాఖలో అమలుపరుస్తున్న మొదలగు అంశాలపై అవగాహన కల్పించనున్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు రేపటి తరానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు ఆసక్తి పెంచుకోవాలని ఆయన సూచించారు అలాగే క్రీడలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని స్పష్టం చేశారు. క్రీడల వలన శారీరక దృఢత్వంతో పాటుగా ఒత్తిడి దూరం చేయడానికి దోహదపడ ుతుందన్నారు. నిజ జీవితంలో సమిష్టి కృషి తోనే విజయాలను సులువుగా చేరుకోగలమనే దానికి ఉదాహరణ క్రీడలని, క్రీడలు ఎవరి జీవితంలో వారికి తీపి గుర్తుగా మిగిలిపోతాయ ని, క్రీడాకారులు ప్రతి ఒక్కరు గెలుపు ఓటములను సమానంగా స్వీకరిం చాలని, అదే స్ఫూర్తిని నిజ జీవితంలో అల వర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై ఆంజనేయులు, ఏ ఎస్సై శ్రీనివాస్ రెడ్డి,పోలీస్ సిబ్బంది, వివిధ క్రీడల కోచ్ లు ,విద్యార్థులు పాల్గొన్నారు.



## జోరుగా సాగుతున్న భాజపా శ్రేణుల ఎన్నికల ప్రచారం

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రూరల్ మండలంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ అధ్వర్యంలో బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బిజెపి కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పలు కుల సంఘాల సభ్యులను కలిసి,ఈనెల 8 న ప్రధాని మోడీ వేములవాడలో జరిగబోయే భారీ బహిరంగ సభకు హాజరై ప్రసంగిస్తారని, సభ కు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు,ప్రజలు హాజరుకావాలని పిలుపునిచ్చారు.



## మంత్రి పొన్నం, ప్రభుత్వ విప్ ఆది కి ఆహ్వాన పత్రిక అందజేత

### - మేరు కుల సంఘం జిల్లాధ్యక్షులు ఓదెల శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలో మేరు కుల ఆత్మీయ సమ్మేళనానికి రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ఆహ్వాన పత్రికను మేరుకులస్తులు అందజేసి,శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 5 ఆదివారం ఉదయం 11 గంటలకు దువ్వాస్ పంక్షన్ హాల్ లో మేరు కులస్తుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లాలోని మేరు కులస్తులు అందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఆహ్వాన పత్రిక అందజేసిన వారిలో మేరు కుల సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఓదెల శ్రీనివాస్, రాష్ట్ర జేఏసీ కన్వీనర్ మునిగాల రాము,పట్టణ నిర్వాహక అధ్యక్షులు గంగాపురం శంకర్,ప్రధాన కార్యదర్శి మోతే అనిల్ కుమార్ ,పట్టణ అధ్యక్షులు మంతెన దుర్గేష్,రాష్ట్ర జేఏసీ నాయకులు మునిగాల రమేష్, సంతోష్,పోలకొండ రవితేజ, కరీంనగర్ జిల్లా కో-కన్వీనర్, వికలాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ మేరు సంఘం నాయకులు ఓదెల నరేష్, మునిగాల సత్తయ్య ఉన్నారు.

## ఎలాంటి ఆటంకాలు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా

**సూర్య, వీణవంక**



వేసవిలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని బుధవారం కరీంనగర్ జిల్లాలోని 33/11 కేవీ వీణవంక సబ్ స్టేషన్ ని సూపరిండెంట్ ఇంజనీర్ తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా 33 కెవి వీణవంక లో పాడైపోయిన బ్రేకర్ ను త్వరితగతిన మార్చాలని డిఈ ఎంఆర్టి ని ఆదేశించారు. కెపాసిటర్ బ్యాంక్ త్వరితగతిన పూర్తిచేయాలని డిఈ కన్స్ట్రక్షన్ ని ఆదేశించారు. వినియోగదారులకు లో వోల్టేజ్ ప్రాబ్లం రాకుండా వీణవంక మండలంలోని 33/11 కేవీ సబ్ స్టేషన్ కు నిరంతర విద్యుత్ ను అందిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే విద్యుత్తు లైన్ లో కంట్రోల్ ఏ, బి స్విచ్ లు ఏర్పాటు చేయాలని, వాటి వల్ల లైన్ లో ఏమైనా బ్రేక్ డౌన్ జరిగినప్పుడు త్వరగా గుర్తించడమే కాకుండా వినియోగదారులకు తక్కువ సమయంలో విద్యుత్ ను పునరుద్ధరించవచ్చునని తెలిపారు. విద్యుత్ సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి వినియోగ దారులకు నిరంతర సేవలు అందించాలని కోరారు. వీణవంక మండలంలో గతంలో కన్నా 11 కెవి ట్రిప్పింగ్స్ తగ్గినందుకు, ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోవడం కూడా తగ్గించినందుకు సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ డివిజనల్ ఇంజనీర్ లక్ష్మారెడ్డి, ఏడిఈ రాజేందర్, ఏఈ త్రిమూర్తి, సబ్ ఇంజనీర్లు రాజు, ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



## మొదటి పరీక్షలో గెలిచాం...! రెండో పరీక్షలో గెలవాలి...!!

### - రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి : పొన్నం ప్రభాకర్

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ నియోజకవర్గం రివ్యూ సమావేశంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి పరీక్ష లో పాసై గెలిచామని, రెండో పరీక్ష లో కూడా ఇదే స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దమ్మున్నోడు, కాంగ్రెస్ లో భవిష్యత్ ఉండాలి అనుకున్నోడు, వారి పోలింగ్ బూత్ లలో మెజారిటీ తెచ్చుకోవాలని చెప్పానని గుర్తు చేశారు. 5 ఏళ్లు మనమే అధికారంలో ఉంటామని, మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామన్నారు. రూ. 500 కి వంటగ్యాస్ అందిస్తున్నామని200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని,రూ. 10 లక్షల ఆరోగ్య శ్రీ అందించామని,త్వరలోనే కొత్త రేషన్ కార్డులు అందిస్తామని అన్నారు. మనం చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి క్షేత్రస్థాయిలో తీసుకెళ్ళాలని సూచించారు. భవిష్యత్ లో సర్పంచ్ కావాలన్నా, జడ్పీటిసి, ఎంపిటిసి కావాలన్నా ముందుకు పోవాలని,మీ పోలింగ్ స్టేషన్ లలో మెజారిటీ తెచ్చుకోవాలని మంత్రి పొన్నం పిలుపునిచ్చారు. మంత్రి తో పాటుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీ తూచాతప్పక అమలు చేస్తాం..

### - చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య మల్యాల**



ఆరు గ్యారెంటీ లు తూచా తప్పక అమలు చేస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు .బుధవారం మండలం లోని నూక పల్లి రామన్నపేట మద్దుట్ల గొర్రె గుండం ఓగుల పూర్ రాంపూర్ గ్రామాల్లోని కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు .గామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతారని అన్నారు గామాల ప్రజలకు మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి వెలిచాల రాజేందర్ రావు ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి మాజీ జెడ్పిటిసి దారం ఆదిరెడ్డిముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ యువజన మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పెల్మ లక్ష్మారెడ్డి మాజీ కాంగ్రెస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ చారి కాంగ్రెస్ నాయకులు దిండు ప్రవీణ్ కుమార్ కటకం వినయ్ శనిగారపు తిరుపతి దూడం రామాంజనేయులు మర్రి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### - వేములవాడ డిఎస్పీ : నాగేంద్రచారి

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణ క్రీడా కేంద్రాన్ని వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో డిఎస్పీ నాగేంద్రచారి బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో విద్యార్థులు ఉచిత శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని,విద్యార్థుల్లో మానసిక దృఢత్వాన్ని పెంచేందుకే క్రీడా శిక్షణ శిబిరాలు దోహదపడుతాయని అన్నారు. ఈ సమావేశంలో వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్,రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన తాళ్లపల్లి నాగరాజ్

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,బహుజన్ సమాజ్ పార్టీ వేములవాడ పట్టణ అధ్యక్షులు తాళ్లపెల్లి నాగరాజ్ బుధవారం ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నేతృత్వంలో,తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తాళ్లపెల్లి నాగరాజ్ కు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఘన స్వాగతం పలికారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బండి సంజయ్ ని గెలిపించాలి

**సూర్య, వీణవంక**

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెపి నాయకులు కోరారు. బుధవారం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం 100 రోజుల పని వారిని కలిసి నరేంద్ర మోడీ చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి వివరించారు. బండి సంజయ్ కుమార్ కే మా ఓటు అని మేము రోజు అదే మాట్లాడుకుంటున్నాం అని ఉపాధి హామీ కూలీలు బిజెపి నాయకులకు జవాబు ఇచ్చారు. ఈ పది సంవత్సరాలలో అవినీతి రహిత పాలన నరేంద్ర మోడీకే సాధ్యమైందని, బండి సంజయ్ కుమార్ కే మద్దతు ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తిని నరేష్ గౌడ్, బూత్ అధ్యక్షులు మోటం శ్రీనివాస్, కంకల సంతోష్, దాసరపు అశోక్, కూచన పెల్లి రాకేష్, దాసరపు రాజు, అజయ్, అరవింద్ పాల్గొన్నారు.



# సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కోసం విజన్ డాక్యుమెంట్ సిద్ధం

- వృత్తితో పాటు వ్యాపారంలోనూ పద్మశాలీలకు అవకాశం
- సిరిసిల్ల సొసైటీతో హైదరాబాదులో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటుకు కృషి - వస్త్రవిహార్ లాంటి పేరుతో నామకరణం చేసే యోచన
- వారణాసి టెక్ టైల్స్ మాదిరిగా సిరిసిల్లలో టెక్ టైల్స్ ఎక్స్టెన్షన్ సెంటర్ -విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలోని కార్మికుల సంక్షేమం కోసం, వారిని ఆర్థికంగా బలపరిచే యోజనతో ఒక విజినరీ డాక్యుమెంట్ ను రూపొందించనున్నట్లు కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ప్రకటించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజేందర్ రావు మాట్లాడారు. మే డే సందర్భంగా చేనేత సోదరులకు కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ప్రస్థానం యూత్ కాంగ్రెస్ నుంచి ప్రారంభమైందని, కార్మిక సంఘాలతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్ నుండి సిద్దిపేట వరకు రైల్వే లైన్ తీసుకొచ్చిన కేటీఆర్, సిరిసిల్ల కరీంనగర్ ను ఎందుకు విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఎంపీగా గెలిచిన అనంతరం కరీంనగర్ వరకు రైల్వే లైను పనులను వీలైనంత త్వరగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. టెన్త్ ఫెయిల్ అయిన బండి సంజయ్ స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రబుద్ధుడు అని ఏద్దేవా చేశారు. టీచర్లు ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో పనిచేయరు అనే కనీస జ్ఞానం లేని దద్దమ్మ అని ఎద్దేవా చేశారు. ఐదేళ్లలో వచ్చిన 25 కోట్ల ఎంపీ లాడ్స్ నిధులలో కేవలం ఐదు కోట్లు మాత్రమే ఖర్చు పెట్టిన దద్దమ్మను ఓడించాల్సిన బాధ్యత నియోజకవర్గ ప్రజలపై ఉందని సూచించారు. కేటీఆర్,వినోద్ కుమార్ లు వలస పక్షులని, వేరే ప్రాంతవాసులకు ఇక్కడ అభివృద్ధిపై ఆసక్తి ఉండదని అన్నారు. ఇక హిందూయిజం, శ్రీరాముని ముందు పెట్టి ప్రజల మనోభావాలతో బిజెపి చెలగాటమాడుతుందని, ప్రజల మధ్య అంతర్యాలు సృష్టించి ఓట్ల రూపంలో లబ్ధి పొందేందుకు చూస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి రాగానే కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం శ్రామిక్ న్యాయ్ పథకం ద్వారా హెల్త్ ఇన్సూరెన్స్, ప్రమాద బీమా, ఉపాధి హామీ కూలీలకు 400 భృతి తదితర సదుపాయలను కనిపిస్తుందని పేర్కొన్నారు. సిరిసిల్ల నియోజకవర్గానికి సంబంధించి బట్టల వ్యాపారంలో నైపుణ్యం కలిగి ఉన్న పద్మశాలిల కోసం హైదరాబాద్ శిల్పారామం మాదిరిగా రెండెకరాల స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రితో మాట్లాడి ఒప్పిస్తానని హామీ ఇచ్చారు. వస్త్రవిహార్ లాంటి ఐదు పేర్లు తన దృష్టిలో ఉన్నాయని, వాటిలో ఏదో ఒక పేరుతో సిరిసిల్ల సొసైటీ చేనేత కార్మికులకు ఉచితంగా బిల్డింగ్ ఏర్పాటు చేసి అందులో షాపింగ్ కాంప్లెక్స్ ను తెరిచి వారికి అందుబాటులోకి తెచ్చే యోచన చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ ఉద్దేశం ద్వారా చేనేత కార్మికులు ఆర్థికంగా బలపడి, చాలామందికి ఉపాధి కూడా కల్పించే అవకాశం దక్కుతుందన్నారు. అలాగే వారణాసి టెక్స్ టైల్స్ మాదిరిగా సిరిసిల్లలో ఎక్స్టెన్షన్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్మిక విభాగం ఆధ్వర్యంలో మేడే వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



మేడే అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలను సిరిసిల్ల పట్టణంలో భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి, టెక్స్టైల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య,పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి పాలొ న్నారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లే క్రమంలో అనేక రంగాల కార్మికుల కృషి వల్లే కార్మిక రంగం అభివృద్ధి చెందిందని అన్నారు. కార్మికుల శ్రమ విలువ తెలిసిన మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు పరిపాలనలో భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమానికి,చేనేత పవర్లూమ్ కార్మికుల సంక్షేమానికి,ఆటో కార్మికుల సంక్షేమానికి, సంఘటిత రంగాల కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తూ కరోనా వంటి కష్ట కాలంలో మన రాష్ట్ర కార్మికులతో పాటు ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన కార్మికులకు అండగా ఉన్నారని అన్నారు. సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ వస్త్ర పరిశ్రమ ఒడిదుడుకులను తెలిసిన వ్యక్తిగా కార్మికులకు స్థిరమైన ఆదాయాన్ని చూపాలనే ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఆలోచనతో బతుకమ్మ చీరలు,ఆర్విఎం,క్రిస్టమస్,రంజాన్ తోఫా, కెసిఆర్ కిట్ కానుకల తయారీ ద్వారా వస్త్ర పరిశ్రమ,దాని అనుబంధ రంగాల పరిశ్రమల కార్మికులకు ఉపాధి కల్పిస్తూ కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ సిరిసిల్లలో ఆకలి చావులను అరికట్టారని అన్నారు. అనుక్షణం కార్మికుల సంక్షేమం కోసం ఆలోచించే బిఆర్ఎస్ పార్టీ కార్మికుల పక్షాన పోరాడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్త్ర పరిశ్రమ కార్మికులకు ఉపాధి వనరులను కల్పించి కార్మికులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సభ్యులు గుండ్లపల్లి నీరజా పూర్ణచందర్,సెస్ డైరెక్టర్ దార్ణం అరుణ లక్ష్మీనారాయణ,కె డి సి సి బ్యాంక్ కరీంనగర్ డైరెక్టర్ వీరబత్తిని కమలాకర్,గుండ్లపెల్లి పూర్ణచందర్,కార్మిక విభాగం అధ్యక్షులు పోరండ్ల రమేష్,ఎం.డి సత్తార్,ప్రధాన కార్యదర్శి మ్యాన రవి,అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ అడిచెర్ల సాయి,కార్మిక సంఘాల నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.

## కార్మికులు అంకితభావంతో పనిచేయాలి

**-ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పాండు**

**సూర్య-గోదావరిఖని**




కార్మికులు అంకితభావంతో పనిచేస్తేనే ఆ సంస్థ అభివృద్ధి దిశలో పయనిస్తుందని రామగుండం ఎన్టీపీసీ, తెలంగాణ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు అన్నారు. ఈ మేరకు బుధవారం ఇక్కడి ఎన్టీపీసీ మే డే పార్క్ లో జరిగిన మేడే దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్మికులు ఉత్పాదకత విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని, కార్మికులు వారి హక్కులకు సంబంధించి అవగాహన కలిగి ఉండాలని నొక్కి చెప్పారు. పని ప్రదేశాల్లో కార్మికులు తమ ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఓఅండ్ఎం జీఎం అలోక్ కుమార్ త్రిపాఠి, ఎన్బీసీ సభ్యులు బాబర్ సలీం పాషా తోపాటు ఆయా విభాగాల ముఖ్య అధికారులు, ఎస్సీ, ఎస్టీ యూనియన్, పలు సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## మాతృభూమి మంథని పేరు నిలబెట్టడమే నా లక్ష్యం

**-దేశ రత్న అవార్డు అందుకున్న త్రీడీ ఆర్టిస్ట్ ఎస్ఎస్ఆర్ కృష్ణ**

**సూర్య మంథని**



మంథని పట్టణానికి చెందిన ప్రముఖ అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్ ఎస్ఎస్ఆర్ కృష్ణ అత్యంత ప్రతిష్టాత్మకమైన దేశరత్న అవార్డు 2024 అందుకున్నారు. ఎస్ ఎస్ ఆర్ కె అకాడమీ ద్వారా త్రీడీ ఆర్ట్ అభివృద్ధికి కృషి చేస్తూ, త్రీడీ ఆర్ట్ పైన దేశంలోనే మొట్ట మొదటి పుస్తకం రచించి, అమెరికా లాంటి అగ్రరాజ్యం నుంచి ఆహ్వానం మేరకు అమెరికాలో త్రీడీ ఆర్ట్షోసి,దేశ గొప్పతనాన్ని విదేశాల్లో సైతం చాటుతున్న కృష్ణ కి భారత్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, న్యూఢిల్లీ వారు ఈ అవార్డునిచ్చారు. భారతదేశంలో త్రీడీ ఆర్ట్ కి వాణిజ్యపరమైన అంశాలను జోడించే విధంగా వివిధ రకాలైన ప్రయోగాలు చేస్తూ, త్రీడి కళను బ్రతికించి, మరో తరానికి అందించాలనే ప్రయత్నం చేస్తున్న కృష్ణ కృషి అభినందనీయమని మోహిత్ నారాయణ, భారత్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నారు. దేశాభివృద్ధిలో, సమాజ శ్రేయస్సులో మీ సేవలు మరింత అవసరమని, దేశంలోని ఎంతోమందికి మీరు ఆదర్శంగా నిలవాలని మోహిత్ నారాయణ కోరుకున్నారు. దేశంలో త్రీడీ ఆర్ట్ అభివృద్ధి మంథని నుంచే మొదలవుతుందని, తాను చేస్తున్న ఈ మంచి పనికి ఎల్లప్పుడు ఆశీస్సులందిస్తున్న మంథని ప్రజలకు కృష్ణ ధన్యవాదాలు తెలిపారు.

## మండలంలో ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు

**సూర్య తంగళ్లపల్లి**



ప్రపంచ కార్మిక దినోత్సవం 138 వ. “మేడే” సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండల కేంద్రంతో పాటు టెక్స్ టైల్ పార్క్ , కెసిఆర్ నగర్ , ఇందిరమ్మ కాలనీ , వివిధ గ్రామాలలో “మేడే” కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ 138 సంవత్సరాల క్రితం మేడే అమరవీరుల త్యాగాల ఫలితంగా కార్మిక వర్గానికి కొన్ని హక్కులు ఏర్పడ్డాయని ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలు హక్కులను కాలరాస్తూ కార్మిక వర్గాన్ని బానిసత్వంలోకి నెట్టే విధానాలను అవలంబించడం జరుగుతుందని 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికులకు నష్టం చేకూర్చే విధంగా చూస్తుందని “మేడే” అమరవీరుల స్ఫూర్తితో కార్మిక వర్గం చట్టాలు హక్కుల పరిరక్షణ కొరకు ఐక్యంగా ఉండి పోరాటాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ , కుడిక్యాల కనుకయ్య , గోనె పర్శరాములు , కూచన శంకర్ , బుర్ర శ్రీనివాస్ , లింగంపల్లి కృష్ణవేణి , గోవిందు లక్ష్మణ్ , శ్రీనివాస్ , రాజమల్లు , రవీందర్ , గంగాధర్ , హరిదాసు , వేణు , శంకర్ , సదానందం , రవి , రాజు , ఎల్లయ్య పాల్గొన్నారు

## బిజెపిని ఓడిద్దాం దేశాన్ని రాజ్యాంగాన్ని ప్రజలను కాపాడుకుందాం

**-తిమ్మాపూర్ మండలం సిపిఐ కార్యదర్శి తిరుపతి**

**2 సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో Cpi తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయిని తిరుపతి ఆధ్వర్యంలో 138వ మే డే సందర్భంగా సిపిఐ ఆధ్వర్యంలో AITUC జెండా ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బోయిని తిరుపతి మాట్లాడుతూ 138వ మే డే సందర్భంగా మొగిలిపాలెం పర్లపల్లి పోలంపల్లి నల్లగొండ మక్తపల్లి మల్లాపూర్ ఇంద్రనగర్ రామకృష్ణ కాలనీ ఇంకా కొన్ని గ్రామాలలో మేడే జెండాలు ఎగరవేయడం జరిగింది మొగిలిపాలెం గ్రామంలో సుమారు 200 మందితో భారీ ర్యాలీ తీసి జెండా ఎగురవేసిన రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి మిగతా గ్రామాలలో కూడా అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని గ్రామ శాఖ కార్యదర్శులు ఎర్ర జెండాలు ఎగరవేయడం జరిగింది. నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలి. ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలి బ్యాంకులను కుదించరదు పిఎఫ్ ఈఎస్ఐ గ్రాట్యూటీ బోనస్ పెన్షన్ చట్టాలను అందరికీ అమలు చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పగటి కేదారి ,గ్రామ శాఖ కార్యదర్శి కాంతాల తిరుపతిరెడ్డి, మర్రి కొమురయ్య ,పిట్టల శ్రీనివాస్, కండే ఎల్లయ్య, ముత్త ఎల్ల స్వామి, గంగిపల్లి శంకర్ ,సిపిఐ నాయకులు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తోనే సంక్షేమం..! అభివృద్ధి...!!

**-ఆరెపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఇటిక్యాల నవీన-రాజు**

**-హస్తం గూటికి చేరిన ఆరేపల్లి గ్రామం**

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ అర్బన్ మండలం ఆరేపల్లి మాజీ సర్పంచ్ ఇటిక్యాల నవీన-రాజు, సిలువేని మల్లేశం తో పాటుగా గ్రామానికి చెందిన 40 మంది బుధవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నవీన-రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని,గత ప్రభుత్వంలో తమ గ్రామానికి నిధులు రాలేవని, ముంపు నిర్వాసితుల సమస్యలు పరిష్కారం కాలేవని, గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వెల్లడించారు. అనంతరం సిలువేని మల్లేశం మాట్లాడుతూ మొన్నటి వరకు బీఆర్ఎస్ పార్టీలో కొనసాగామని,తమకు సహకరించిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉన్నామని అన్నారు. ముంపు గ్రామాల సమస్యల పరిష్కారం కోసం,ఆరేపల్లి గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగయ్య,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటేష్, మహిళలు,తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ అసమర్ధత పాలన వల్లనే తెలంగాణలో కరువు వచ్చింది

**- పార్లమెంట్ ఎన్నికల్లో వినోద్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి - చింతకుంట స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కాంగ్రెస్ అసమర్ధత పాలన వల్లనే తెలంగాణలో కరువు వచ్చిందని.. మూడు నెలల కాలంలోనే బిఆర్ఎస్ లేని లోటు తెలుస్తుందని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పేర్కొన్నారు.. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్ధి బోయిని పల్లి వినోద్ కుమార్ తో కలిసి కొత్తపల్లి మండలం చింతకుంట చౌరస్తాలో స్ట్రీట్ కార్నర్ సమావేశంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. కరీంనగర్ ప్రజల ఆశీర్వాదంతో తాను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని.. కరీంనగర్ ప్రజలకుతాను జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు.. కాంగ్రెస్ అబద్ధాలతో అధికారంలోకి వచ్చి కరువు తెచ్చిందని అన్నారు .. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాతలు సాగునీరు తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.. కెసిఆర్ పదేళ్ల పరిపాలనలో తెలంగాణ సస్యశ్యామలంగా ఉండేదని.. చెరువులన్నీ నీళ్లు లేక వట్టి పోయాయని అన్నారు.. పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ ఎంపీలు గెలిస్తే తెలంగాణ ఆకుల కోసం పోరాడుతారని అన్నారు..కెసిఆర్ ని గెలిపిస్తే మళ్లీ



మన నీళ్లు మనకు వస్తాయని అన్నారు.. పంటలకు నీళ్లు లేవు పండిన పంటలు కొనే పరిస్థితి లేదు హామీ ఇచ్చిన బోనస్ ఊసే లేదని అన్నారు..కాంగ్రెస్ మాయ మాటలకూ తెలంగాణ ప్రజలు మరోసారి మోసపోవద్దని అన్నారు..2014)లో ఎంపీగా వినోద్ కుమార్ ఎమ్మెల్యేగా నేను కలిసికరీంనగర్ ను అద్భుతంగా తీర్చిదిద్దామని అన్నారు .ప్రజల్లో కెసిఆర్ కు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక..48 గంటల పాటు ప్రచారాన్ని నిలిపివేయించారనిమండిపడ్డారు.. వినోద్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి ఓట్లేసిన ప్రజలు నేడు మోసపోయి బాధపడుతున్నారని అన్నారు. గ్రామాల్లో ఎక్కడికెళ్లిన బిఆర్ఎస్ కు విశేష స్పందన లభిస్తుందని..అబద్దాల పునాదులపై ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు ..కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం వాళ్ళ అభ్యర్థికి టికెట్ ఇవ్వలేదని..కేవలం బండి సంజయ్ గెలుపు కోసమే ఆలస్యంగా టికెట్ ఇచ్చారని అన్నారు ..ఐదేళ్లు ఎంపీగా నేను చేసిన పనిని బండి సంజయ్ చేసిన పనిని బేరీజు వేసుకొని గ్రామాల్లో చర్చించండని అన్నారు.. కరీంనగర్ అభివృద్ధిని పట్టించుకోని బండి సంజయ్ ఓట్ల కోసం వస్తే నిలదీయండి అని పిలుపు నిచ్చారు..2014 లో ఎంపి గాగెలిచి యువతకు ఉపాధి అవకాశాల కోసం కష్టపడితే..బండి సంజయ్ ఎంపీ గా గెలిచి కులాలు మతాలంటూ యువతను రెచ్చగొడుతున్నారని అన్నారు..ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్, వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేని మధు, పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యులు జమీలుద్దీన్, మాజీ మండల కో ఆప్షన్స్ సభ్యులు సాబీర్ పాషా, యువ నాయకులు జేపీ రెడ్డి, గంగాధర చందు,రుద్ర రాధ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మోసగాళ్లను నమ్మొద్దు,బిజేపీ మాయలో పడొద్దు

**- బోయిన్ పల్లి వినోద్ కుమార్**

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము లో బుధవారం బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎంపి అభ్యర్థి బోయిన్ పల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ గోదావరి నీళ్లను తమిళనాడు కు తరలించేందుకు కేంద్రం నదుల అనుసంధానం పేరుతో కొత్త రాజకీయంచేస్తున్నది గోదావరి నీళ్లను కాపాడుకోవాలంటే పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతు ఉండాలి.రాష్ట్రంలో నలుగురు బీజేపీ ఎంపిలు ఉన్నా ఒక్క నవోదయ పాఠశాల తేలేదునేను 2019లో ఎంపిగా గెలిస్తే నాలుగేళ్లలోనే నవోదయ తెచ్చేవాడినిపదేళ్ల బీజేపీ పాలనలో తెలంగాణ కు అన్యాయం జరిగింది.కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలలో అర గ్యారెంటీ అమలు చేయలేదు. కాంగ్రెస్ లో రెండేళ్లకు ఒక్క సీఎం మారుతాడుఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ఊడుతుందో తెలీదుకాంగ్రెస్



ఉత్తమాటలు ఉద్దెర హామీలు ఇచ్చారు. కొండగట్టు కు బండి సంజయ్ బుడ్డ పైసా తేలేదుఓట్ల కోసమే దేవుళ్ళ పేరు చెప్పి బండి మోసపూరిత రాజకీయాలు చేస్తున్నారు.ఆరు గ్యారెంటీలు ఇస్తామని ఉత్తమాటలు ఉద్దెరహామీలు ఇచ్చిన కాంగ్రెస్ ను నమ్మి ఇప్పటికే ప్రజలు మోసపోయి గోసపడుతున్నారు మళ్లీ ఇప్పుడు బీజేపీ మాటలు నమ్మి మరో సారి ప్రజలు మోసపోతే ఇక్కడ చోటే భాయ్ రేవంత్ రెడ్డి,ఢిల్లీలో బడే భాయ్ నరేంద్రమోదీ కలిసి హైదరాబాద్ ను కేంద్ర పాలిత ప్రాంతం చేసేందుకు కుట్రలు చేస్తారని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సుంకె రవిశంకర్, రసమయి బాలకిషన్,జడ్పీటీసి ప్రశాంతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పులి వెంకటేశం,మాజీ సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు పుణుగోటి కృష్ణరావు, సింగిల్ విండో చైర్మన్ రాజేందర్, మాజీ ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు లక్ష్మరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొత్తూరి స్వామి, మైనారిటీ సెల్ అధ్యక్షుడు శుకూర్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు అక్బర్, కొండగట్టు దేవస్థానం మాజీ డైరెక్టర్ లింగాగౌడ్, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు రాజేశం,, మాజీ సర్పంచ్. లు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 138 వ మే-డే వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ 09 :**

సింగరేణి సంస్థ ఆర్జీ-3, ఏపిఏ డివిజన్ లలో ఘనంగా 138 వ మే-డే వేడుకలు నిర్వహించారు. డివిజన్ లలోని అన్ని గనుల పైన, కార్యాలయాల్లో జెండాను ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఐఎఫ్టీయూ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న, బి.అశోక్, మట్ట ఓదేలు, భోగి శ్రీనివాస్, పులిపాక రమేష్, మల్లయ్య, ఎం.రమేష్, ఎం. మోహన్, ఎన్.సత్తి, ఈ.లక్ష్మి, రేణుక, శ్యామల, ఓదెమ్మ, శ్యామల, ఈ.లక్ష్మి, పి.లక్ష్మి, సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆర్జీ-3 కార్యదర్శి దొమ్మటి కొమురయ్య, వి.విజయ్ కుమార్ రెడ్డి, ఏం.వెంక టేశ్వర్లు, ఈ. కుమార్, కె.వేణుగోపాల్,జి. గోపాల్, డి.రవికుమార్, కె.రాజేష్, వి.శ్రీనివాస్, ఐ.శ్రీనివాస్, ఏం. సదానందం, అరవింద్,రాజబాబు, విజేందర్ రెడ్డి,జగదీష్,మల్లయ్య, భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి, బైరి శంకర్, ఎస్ కే. షరీఫ్ ,కొయ్యడ సంపత్ ,కుసుమ సురేష్ ,వెంగలి రాములు ,పెరుమాళ్ళ సమ్మయ్య , తన్నీరు విష్ణువర్ధన్, బనుకు సంతోష్, అంజ య్య , టిబిజికెఎస్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఇసంపల్లి రమేష్, బోట్ల శివశంకర్, పొన్నం సదయ్య, దేవరకొండ తిరుపతి, కొత్తపల్లి సదానందం, హరి కిరణ్ , పలకపాటి రామయ్య, ఐ.ఓదెలు, మామిడిపల్లి శ్రీనివాస్, రాజ గౌడ్, కే.తిరుపతి, యాకూబ్ జానీ, సుధాకర్, గణపతి ,శ్రీధర్, ఏఐటీయూసీ



యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డిస్టిక్ జనరల్ సెక్రెటరీ కదారి సునీల్, కదారి తిరుపతి, పోశం నర సతీష్, నరేష్, పూసల రమేష్, రాజమౌళి, రాజమల్లు, వెంకటేష్, మబు ్ బలు, జెట్టి సంపత్, రామస్వామి, పాల మహే ష్,శంకర్, గోస్కుల సదయ్య, సుధాకర్, కొమ ంరయ్య, శేఖర్, కరీం, ఐలయ్య, రవి, పుష్ప, రాజేశ్వరి, అన్వర్, బిఎస్ రమేష్, బిఎస్ రావు, రెడ్డపాక లక్ష్మణ్, ఎం.శంకర్, పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై అవగాహన తప్పనిసరి

**-ఏసిపి ఎం.వెంకటరమణ**

**సూర్య-గోదావరిఖని:**

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా విద్యార్థులు అవగాహన కలిగి ఉండడం ద్వారా వారి తల్లిదండ్రులకు, బంధువులకు సైబర్ నేరాలపై వివరించే అవకాశం ఉంటుందని రామగుండం కమిషనరేట్ సైబర్ సెక్యూరిటీ ఏసీపీ ఎం.వెంకటరమణ అన్నారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కళాశాలలో మొబైల్ ఫోన్ సెక్యూరిటీ సమస్యలకు సంబంధించి సైబర్ జాగృక్త (అవేర్‌నెస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏసీపీ మాట్లాడుతూ ప్రస్తుత సమాజం లో జరుగుతున్న సైబర్ నేరాలు ఓటీపీ ఫ్రాడ్స్, బయోమెట్రిక్, క్రెడిట్ కార్డ్స్ అనుబంధ ఫ్రాడ్స్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, ఆన్లైన్ పేమెంట్స్ అడ్వర్టైజ్మెంట్ ఫ్రాడ్స్, ఫెడెక్స్ కొరియర్ ఫ్రేడ్స్ లోన్ యాప్ లు, ఓటీపీ, ఓఎల్ఎక్స్ ఫ్రాడ్స్ ల గురించి, నకిలీ సిమ్ కార్డ్స్, లోన్ యాప్స్, నకిలీ వెబ్ సైట్స్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్ధాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల నిత్యం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడం తో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని, తమ ఇంటికి వెళ్ళాక తల్లిదండ్రులకు, బంధువులకు, చుట్టూ ప్రక్కల వారికి, మీ గ్రామంలలో కూడా సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులను కోరారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వెంటనే సైబర్ నేరాల గురించి 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ కు, %ట్ప్రజూం://ఝఎఎవతీఝతీఱఎవ.ద్రశీజ.ఱఅ% వెబ్ సైట్ లో ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి తో పాటు కళాశాల ప్రొఫెసర్ లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న దుర్గం పర్శరాములు

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ తిప్పాపూర్ మాజీ సర్పంచ్ భర్త, బిఆర్ఎస్ పార్టీ నాయకులు దుర్గం పర్శరాములు బుధవారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్,స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# వినోద్ కుమార్ రోడ్ షో సభ కు తరలి వెళ్ళిన తిప్పాయపల్లి బీఆర్ఎస్ కార్యకర్తలు

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము లో బుధవారం సాయంత్రం కరీంనగర్ బీఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి బోయిన్ పల్లి వినోద్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.మండలం లోని తిప్పాయపల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామ కూడలి వద్ద నుండి బైక్ ర్యాలి తొ నినాదాలు చేసుకుంటూ కొడిమ్యాల లొ జరిగిన సభ కు పెద్ద ఎత్తున తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమం లో గ్రామ నాయకులు ల్యాగల రాజేశం, గంగిశెట్టి లక్ష్మినారాయణ, అనుప పర్శరాములు, జంకె రవీందర్ రెడ్డి, గట్ల చిన్న రాజిరెడ్డి, బొక్కెన నరేష్, అక్కెనపల్లి నాంపల్లి, గంగరాజు,సుకుమార్, దారం రత్నాకర్ రెడ్డి, సట్టు శ్రీను, బొక్కేనకృష్ణ, ఆకుల నారాయణ,శ్రీపతి జనార్దన్, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

